నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

ఉక్రెయిన్‌కు మద్దతిస్తూనే వుంటాం : బోరిస్ జాన్సన్

న్యూఢిల్లీ, మార్చి 15:ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి తమ మద్దుత కొనసాగుతూనే వుంటుందని బ్రిటన్ ప్రధాని బోరిస్ జాన్సన్ తాజాగా ప్రకటించారు. అలాగే ఉక్రెయిన్ ప్రజలకు కూడా తమ సహాయం అందిస్తూనే వుంటామన్నారు. బాంబు దాడుల నుంచి ఎప్పటికప్పుడు రక్షించుకోవడానికి, ఆర్థిక ఆంక్షల నుంచి బయట పడడానికి తమకు చాతనైనంత సహాయం చేస్తూనే వుంటామన్నారు.

క్రిమియా స్వాధీనం తర్వాత కూడా రష్యాపై పశ్చిమ దేశాలు ఇంధన అవసరాల నిమిత్తం ఎక్కువగా ఆధారపడుతున్నారని, ఇదే పెద్ద తప్పు అని జాన్సన్ ఆక్షేపించారు. క్రిమియాను స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా.. మళ్లీ ఎప్పటిలాగే రష్యాతో ఆర్థిక సంబంధాలను కొనసాగిస్తున్నారని, ఇదో మహా తప్పిదమని వ్యాఖ్యానించారు. వీటి ద్వారా ఉక్రెయిన్‌పై విరుచుకుపడటం పుతిన్‌కు మరింత సులువైందన్నారు. ఉక్రెయిన్‌పై ఇన్ని బాంబు దాడులు చేస్తున్నా? ప్రపంచం తనను ఏమీ అనలేదని పుతిన్‌కు తెలుసని, అందుకే ఇలా చేస్తున్నారని బోరిస్ జాన్సన్ వ్యాఖ్యానించారు.

హైదరాబాద్ బుధవారం 16-3-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :28 సంచిక: 187 పేజీలు: 4 వెల: రూ.1/-

రష్యా అటాక్.. భారీ పేలుళ్లతో దద్దరిల్లిన కీవ్

కీవ్, మార్చి 14:: ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లో ఇవాళ ఉదయం భారీ పేలుళ్లు సంభవించాయి. పలు చోట్ల పేలుళ్లు నమోదు అయ్యాయి. రష్యా తెల్లవారుజామున కీవ్ నగరంపై అటాక్ చేసినట్లు తెలుస్తోంది. అయితే ఎక్కడెక్కడ ఆ పేలుళ్లు జరిగాయో ఇంకా స్పష్టంగా తెలియదు. కీవ్ శివారు ప్రాంతాలకు చేరుకున్న రష్యా దళాలు.. తెల్లవారుజామున దాడులకు దిగినట్లు తెలుస్తోంది. కీవ్ నగరంలోని పశ్చిమ శివారు ప్రాంతంలో రెండు భారీ పేలుళ్లు నమోదు అయినట్లు స్థానిక ఉక్రెయిన్ 24 ఛానల్ పేర్కొన్నది. కీవ్ సమీపంలోని బోర్చ్‌చగోవ జిల్లాలో ఈ పేలుళ్లు జరిగాయి. బెలారస్ నుంచి మిస్సైళ్లను ఫైర్ చేసి ఉంటారని భావిస్తున్నారు. మారియపోల్ నగరంలో భారీ నష్టం జరిగింది. ఆ నగరానికి చెందిన శాటిలైట్ ఫోటోలను రిలీజ్ చేశారు.

వీకెండ్ సమయంలో రష్యా దళాలు తమ దూకుడును తగ్గించినట్లు అమెరికా అధికారులు చెప్పారు. మారియపోల్ నుంచి శరణార్థులను 160 కార్లలో తరలిస్తున్నారు. మరో వైపు ఉక్రెయిన్, రష్యా మధ్య నాలుగవ దఫా శాంతి చర్చలు ఇవాళ రెండవ రోజు కూడా జరగనున్నాయి. ఉక్రెయిన్‌లోని అనేక నగరాలపై పేలుళ్లతో రష్యా విరుచుకుప డుతోంది. డోనెస్కీలో ఉక్రెయిన్ మిస్సైల్ వల్ల 20 మంది జనం చనిపోయినట్లు రష్యా రక్షణశాఖ ఆరోపించింది.

చెర్నోబిల్ న్యూక్లియర్ పవర్ స్టేషన్‌లో మళ్లీ విద్యుత్తు సరఫరాను పునరుద్ధరించారు. ఈ విషయాన్ని అంతర్జాతీయ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ తెలిపింది.

బంగారు తెలంగాణ కల సాకారం చేద్దాం : అక్బరుద్దీన్ ఓవైసీ

హైదరాబాద్, మార్చి 15:అందరం కలిసి బంగారు తెలంగాణ కల సాకారం చేద్దామని ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ పిలుపునిచ్చారు. శాసనసభలో ద్రవ్య వినిమయ బిల్లును సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అనంతరం అక్బరుద్దీన్ ఓవైసీ చర్చ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓవైసీ మాట్లాడుతూ.. ప్రజలకు కేసీఆర్ మరింత సేవ చేయాలన్నారు. ప్రజల ఆకాంక్షలు నెరవేరాలంటే సీఎం కేసీఆర్ అవసరం ఈ రాష్ట్రానికి ఎంతో ఉందన్నారు. పోలీస్, మెడికల్, ఎడ్యుకేషన్ విభాగాల్లో ఉద్యోగాలను భర్తీ చేస్తున్నట్లు కేసీఆర్ ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. ఉద్యోగాలకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు ఉచితంగా కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ఓవైసీ సూచించారు.

అదే విధంగా ఉద్యోగాల కోసం పోటీ పడుతున్న ఉర్దూ మీడియం విద్యార్థుల కోసం ఉర్దూ మీడియంలో కోచింగ్ సెంటర్లను నిర్వహించాలన్నారు. పాతబస్తీలో స్టడీ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుని అమలు చేస్తున్నాయన్నారు. సభ సజావుగా నడిపిన స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డికి, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి ప్రశాంత్ రెడ్డికి ఓవైసీ అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నట్టు ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ తెలిపారు.

ఇజ్రాయెలీ దళాల కాల్పుల్లో ఇద్దరు పాలస్తీనియన్ల మృతి

న్యూఢిల్లీ, మార్చి 15: వెస్ట్ బ్యాంక్‌లో ఇజ్రాయెలీ దళాల కాల్పుల్లో ఇద్దరు పాలస్తీనియన్లు మరణించినట్లు పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ మంగళవారం తెలిపింది.ఇది న్యాయ ప్రక్రియను అనుసరించకుండా హత్య చేయడమేనని పాలస్తీనా విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ నేరాలు యుద్ధ నేరాల క్రిందకు వస్తాయని తెలిపింది. అంతర్జాతీయ చట్టాల ప్రకారం బాధ్యులను శిక్షించాలని ఓ ప్రకటనలో డిమాండ్ చేసింది.

అధికారంలో ఉన్న పాలస్తీనియన్ ఇస్లామిస్ట్ గ్రూప్ హమస్ అధికార ప్రతినిధి హజెమ్ కస్సెమ్ మాట్లాడుతూ, ఈ భూమిపై ఆక్రమణకు తెర దించడం కోసం నూతన శకం సంఘర్షణ, తిరుగుబాటు వస్తున్నాయని చెప్పారు.

వెస్ట్ బ్యాంక్, గాజా స్ట్రిప్, ఈస్ట్ జెరూసలెంలను 1967లో మిడిల్ ఈస్ట్ యుద్ధంలో ఇజ్రాయెల్ స్వాధీనం చేసుకుంది. ఈ ప్రాంతాల్లోని పాలస్తీనియన్లు ప్రత్యేక దేశం హోదా కోసం పోరాడుతున్నారు. 2014లో చిట్టచివరిసారి జరిగిన శాంతి చర్చలు విఫలమయ్యాయి.

అయితే ఇజ్రాయెలీ సరిహద్దు పోలీసుల కథనం ప్రకారం, అనుమానిత ఉగ్రవాదులను అరెస్టు చేసేందుకు వెళ్ళినపుడు ఘర్షణలు జరిగాయి. నార్తర్న్ వెస్ట్ బ్యాంక్‌లో శరణార్థుల శిబిరంలో ఆపరేషన్ జరిగింది. ఆ సమయంలో ఓ గన్‌మేన్ కాల్పులు జరిపాడు. దీంతో పోలీసులు ఎదురు కాల్పులు జరపడంతో ఆ గన్‌మేన్ మరణించాడు. జెరూసలెం వద్దనున్న మరొక శరణార్థి శిబిరంలో ఓ వ్యక్తిని అరెస్టు చేయడానికి వెళ్ళినపుడు, వందలాది మంది పాలస్తీనియన్లు రకరకాల వస్తువులను ఇళ్లపై నుంచి పోలీసులపైకి విసిరారు. మరణించిన వ్యక్తి ఈ ఘర్షణలో పాల్గొన్నాడో, లేదో తెలియదు.

చరిత్రలో నేటినిజం

భరతమున శత్రువు పాలక
జయమున దేశజులు మంగళసంబంధ పెంపొంద
రయమున-చారిత్ర-శ్రేష్ఠి
ప్రియమున - వక్షిణ-చిపిన-బిపిన్‌రావతుపై

(మార్చి 16 బిపిన్ రావత్ జయంతి..)

-రాధశ్రీ

సెల్: 9494481210

ఎంత ఖర్చయినా ఉక్రెయిన్ విద్యార్థులను మేమే చదివిస్తాం : సీఎం కేసీఆర్

హైదరాబాద్, మార్చి 15:ఎంత ఖర్చయినా వెచ్చించి ఉక్రెయిన్‌లో మెడిసిన్ చదివేందుకు వెళ్లి తిరిగి వచ్చిన విద్యార్థులందరినీ చదివిస్తామని సీఎం కేసీఆర్ అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. మంగళవారం శాసనసభలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై మాట్లాడారు. కేంద్రం విధానాలను తూర్పారబట్టారు. కోట్ల మంది పేదరికంలోకి వెళ్లారని, అన్ ఎంప్లాయిమెంట్ పెరిగిందని, కోట్ల మంది పేదరికంలోకి వెళ్లారని, జీడీపీ తగ్గిందని, పరిశ్రమలు మూతపడ్డాయన్నారు. దేశం ఆత్మ నిబ్బరం కోలోతున్నదన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ 'దేశంలో ఎదైనా పెరిగిందన్న ఉందంటే.. మత పిచ్చి పెంచుతున్నరు. మత పిచ్చి.. ఆ కార్చిచ్చు ఈ దేశాన్ని దహించి వేస్తది. నేను దేశ యువత, దేశంలోని బుద్ధిజీవులకు, మేధావులకు అప్పీల్ చేస్తున్నాను.. ఇది మంచిదీ కాదు.

దేశంలో నెలకొల్పబడిన వాతావరణం.. దశాబ్దాల పాటు కొనసాగిన కృషి కుప్పకూలుతది. యువత ఉద్యోగ అవకాశాలు పోతయ్. చాలా దారుణమైన పరిస్థితి వస్తుంది. దేశంలో ఇప్పుడే జరుగుతుంది. 20వేలకుపైగా పిల్లలు ఉక్రెయిన్‌లో చిక్కుకొని పోయారు భారతీయ పిల్లలు. వీళ్లంతా మెడిసన్ చదువుకునేందు ఉక్రెయిన్ వెళ్లారు. మన రాష్ట్రం నుంచి 740 మంది పిల్లలు వెళ్లారు. వారిని రాష్ట్రానికి తప్పించేందుకు ఢిల్లీ రెసిడెంట్ కమిషనర్‌తో మాట్లాడాం. ఇందులో 700పైచీలుకు పిల్లలు ఎంబీబీఎస్ చదువుకునేందుకు వెళ్లారు. అక్కడ రూ.25లక్షల్లో అయితే.. ఇక్కడ రూ.కోటి అడుగుతున్నరు. పేద పిల్లలు భరించలేనోళు అక్కడన్న చదువుకుందామని వెళ్లారు. ఇందుకు పోయారంటే? ఇక్కడ దిక్కులేక పోయారు.

అవకాశం లేక పోయారు.. ఏం చేయాలి. ఉక్రెయిన్‌లో యుద్ధం ఇంకా సమసిపోలేదు.. ఏమైతదో తెలియదు.



కిందపడి మీదపడి 700 మంది పిల్లలను టికెట్లు భరించి వాపస్ తీసుకువచ్చాం. ఇప్పుడు వాళ్ల భవిష్యత్ ఏంటీ? డిస్ కంటిన్యూ కావాలా? తిరిగి ఉక్రెయిన్ వెళ్లే పరిస్థితులు ఉన్నాయా? ఏం జరగాలి? తెలంగాణ ప్రభుత్వంగా ప్రకటిస్తున్నా. వెంటనే భారత ప్రభుత్వానికి రాస్తాం వెంటనే. వాళ్ల చదువులకు ఎంత ఖర్చయినా మేం భరించి ఇక్కడ చదివిపిస్తాం. విద్యార్థులు డిస్‌కంటిన్యూ కాకుండా.. భవిష్యత్ దెబ్బతినకుండా చూస్తాం. ఈ సందర్భంగా వెంటనే కేంద్రానికి లేఖ రాయాలని సీఎస్‌ను ఆదేశించారు. దీనిపై కూడా కొందరు కేంద్రమంత్రులు ఎవరు పొమ్మన్నరు? అంటున్నారని.. బెంగళూరుకు చెందిన నవీన్ అనే వ్యక్తి మృతి చెంది.. తల్లిదండ్రులు ఏడుస్తూ ఉంటే.. తిన్నది అరక్క పోయారు అని మాట్లాడుతున్నరు.

వాళ్లపై మాట్లాడాల్సిన పద్ధతేనా? దీనిపై మాట్లాడితే మీరు దేశ ద్రోహులు.. ఇదెక్కడి అన్యాలం. ఇటువంటి పెడధోరణులు ఎందుకు దారితీస్తాయ్?.. ఇది ఏ రకంగా వాంఛనీయం కాదు. ఇది ఇలాగే కొనసాగిస్తే దేశానికి ప్రమాదం వస్తుంది. ఉన్న ఉపాధి పోతుంది. ఉద్యోగాలు పోత్.. అవకాశాలు రావు. భయానకమైన పరిస్థితి వస్తది.. ఒక పక్కనే వస్తనే ఉన్నయ్. దేశంలో మనోత్మాదం, మూకదాడులు పెరుగుతున్నయ్. నలుగురం ఎక్కువం ఉన్నమని ఇద్దరున్నోళ్లను కొట్టుడేనా? ఇది ధర్మమేనా? పద్ధతా? దేశాన్ని నడిపే విధానమా?' అంటూ సీఎం కేసీఆర్ మండిపడ్డారు.

బడ్జెట్ అనేది నిధుల యొక్క కూర్పు : సీఎం కేసీఆర్

హైదరాబాద్, మార్చి 15:బడ్జెట్ అనేది నిధుల యొక్క కూర్పు అని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు స్పష్టం చేశారు. శాసనసభలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ అనంతరం కేసీఆర్ సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. తన ఆరోగ్యం మంచిగా ఉండాలని కోరుకున్న సభ్యులకు వ్యక్తిగతంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రజాస్వామ్యం పరిణితి చెందే క్రమంలో చట్టసభల్లో జరగవలసిన చర్చల సరళి ఇంప్రూవ్ కావాల్సిన అవసరం ఉందన్నారు. యువ నాయకత్వానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సక్రమైన చర్చలు జరిగితే మంచి ఫలితాలు వస్తాయన్నారు.

బడ్జెట్ అంటే బ్రహ్మపదార్థం అన్నట్టు, అంకెలు మాత్రమే చెప్తరు అన్నట్టు మన దేశంలో ప్రబలి ఉందన్నారు. పార్లమెంట్‌లో కానీ, వివిధ రాష్ట్రాల బడ్జెట్‌ల్లో కానీ రెండు విషయాలు గమనిస్తాం. ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రవేశపెడుతారు. అద్భుతమైన బడ్జెట్ అనీ అధికార సభ్యులు, పసలేని, పనికిమాలిన బడ్జెట్ అని విపక్ష సభ్యులు అంటారు. ఈ అభిప్రాయంలో మార్పు లేదు. సీట్లు మారినా కూడా ఇదే ధోరణి కొనసాగుతోంది. బడ్జెట్ అనేది నిధుల యొక్క కూర్పు. ఈ సమకూర్చబడ్డ నిధులను ఎలా ఉపయోగించాలనేది కూడా ప్రధానం అని పేర్కొన్నారు.

ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, దేశ ఆర్థిక వ్యవస్థ కొత్తపుంతలు తొక్కుతోంది. మొట్టమొదటి దేశ బడ్జెట్ 190 కోట్లు.. దాంట్లో 91 కోట్లు రక్షణ రంగానికే. ఎంఏ పొలిటికల్ సైన్స్ చదివేటప్పుడు చెన్నారెడ్డి బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. అప్పుడు ఏపీ బడ్జెట్ 680 కోట్లు. ఇప్పుడేమో లక్షల కోట్లలో మాట్లాడుతున్నామని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు.

మంటల్లో కీవ్ బిల్డింగ్‌లు.. మెట్రో స్టేషన్ ధ్వంసం.. 4 రష్యా హెలికాప్టర్ల కూల్చివేత

కీవ్, మార్చి 15: రష్యా ఇవాళ తెల్లవారుజామున భీకర ఫైరింగ్ జరిపింది. కీవ్‌పై మిస్సైళ్ల వర్షం కురిపించింది. జనావాసాలను టార్గెట్ చేశారు. కీవ్‌లోని పలు ప్రాంతాల్లో ఉన్న బిల్డింగ్‌లు ఆ దాడికి ధ్వంసం అయ్యాయి. సతోసిన్‌స్కీ జిల్లాలో 9 అంతస్తుల బిల్డింగ్ మంటల్లో చిక్కుకున్నది. దానికి సంబంధించిన ఫోటోలు రిలీజ్ చేశారు. ఈ ఘటనలో ఎవరైనా మృతిచెందారా అన్న విషయాన్ని ఇంకా తెలుపలేదు. మరో టార్గెట్‌లో మెట్రో స్టేషన్ ధ్వంసమైంది. లుకియానిస్కా మెట్రో స్టేషన్‌ను పేల్చేశారు. కీవ్ సెంటర్‌కు సమీపంలో ఈ స్టేషన్ ఉంటుంది. డ్యామేజ్ కావడం వల్ల ఆ స్టేషన్‌ను మూసివేశారు.

ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధం నేటితో 20 రోజులకు చేరుకున్నది. ఇవాళ ఉదయం ఉక్రెయిన్ సైనిక దళాల చీఫ్ కొంత సమాచారం అందజేశారు. రష్యాకు చెందిన నాలుగు హెలికాప్టర్లు, ఓ విమానంతో పాటు క్రూయిజ్ మిస్సైల్‌ను కూల్చివేసినట్లు ఉక్రెయిన్ ప్రకటించింది. రష్యా దళాలు నెమ్మదిగా ముందుకు కదులుతున్నట్లు ఉక్రెయిన్ చెప్పింది. క్షిపణులు, బాంబులతో కీలక మౌళికసదుపాయాలపై రష్యా దాడులు చేస్తూనే ఉన్నది.

మన మిస్సైల్ వ్యవస్థ సురక్షితమైంది.. ఆ ఘటన ప్రమాదవశాత్తు జరిగింది: రాజ్‌నాథ్

న్యూఢిల్లీ: ఈనెల 9వ తేదీన ప్రమాదవశాత్తు మన దేశానికి చెందిన మిస్సైల్ ఒకటి పాకిస్థాన్‌లో పడినట్లు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఇవాళ రాజ్యసభలో తెలిపారు. రొటీన్‌గా జరిగే తనిఖీ సమయంలో ఈ ఘటన జరిగినట్లు ఆయన తెలిపారు. పాకిస్థాన్‌లో పడిన మిస్సైల్‌కు సంబంధించి మంత్రి రాజ్‌నాథ్ ఇవాళ ప్రకటన చేశారు. ప్రమాదవశాత్తు మిస్సైల్ ఫైర్ అయ్యిందని, అయితే అది కాస్త పాకిస్థాన్‌లో పడినట్లు గుర్తించామన్నారు. అదృష్టవశాత్తు ఎటువంటి నష్టం జరగలేదన్నారు. ఈ ఘటన పట్ల అత్యున్నత స్థాయి విచారణకు ఆదేశించినట్లు మంత్రి రాజ్‌నాథ్ తెలిపారు. తమ ప్రభుత్వం వెపన్ సిస్టమ్‌కు సర్వోన్నత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మన మిస్సైల్ వ్యవస్థ అత్యంత సురక్షితమైందని, నమ్మదగినదని మంత్రి సభకు హామీ ఇచ్చారు.

ఎటువంటి ఆదేశాలు ఇవ్వకుండానే.. తెలియకుండా మిస్సైల్ రిలీజైందన్నారు. 9వ తేదీన రాత్రి ఏడు గంటలకు రొటీన్ చెకింగ్ చేస్తున్న సమయంలో మిస్సైల్ రిలీజైనట్లు మంత్రి చెప్పారు. అయితే ఆ క్షిపణి పాకిస్థాన్ భూభాగంలో పడినట్లు గుర్తించామన్నారు. ఇది చాలా ఖండించదగ్గ విషయమన్నారు. ఈ ఘటనను ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకున్నదని, దీనిపై ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించామన్నారు. విచారణ తర్వాత మిస్సైల్ రిలీజ్‌కు చెందిన కారణం తెలుస్తుందన్నారు. మన సైనిక బలగాలు చాలా క్రమశిక్షణతో ఉన్నాయని, ఇలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తపడుతాయన్నారు.

హిజాబ్ వివాదంపై కర్నాటక హైకోర్టు సంచలన తీర్పు

బెంగుళూరు,మార్చి 15:: హిజాబ్ వివాదంపై కర్నాటక హై కోర్టు ఇవాళ సంచలన తీర్పును వెలువరించింది. విద్యా సంస్థల్లో హిజాబ్‌ను బ్యాన్ చేయాలని దాఖలైన పలు పిటీషన్లలను కొట్టి పారేసింది. అయితే స్కూళ్లలో హిజాబ్ ధరించడం తప్పని సరి కాదు అని కోర్టు తెలిపింది. ఇటీవల ఉడిపి కాలేజీలో ఆరుగురు అమ్మాయిలు హిజాబ్ ధరించడం వల్ల వివాదం ముదిరిన విషయం తెలిసిందే. ఆ జిల్లాలో ఇవాళ స్కూళ్లు, కాలేజీలకు సెలవు ప్రకటించారు. హిజాబ్ ధారణ ఇస్లాం మతంలో తప్పనిసరి ఆచారమేమీ కాదు అని ఇవాళ కోర్టు చెప్పింది.విద్యాసంస్థల్లో హిజాబ్ బ్యాన్ అంశంపై ఇవాళ త్రిసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. విద్యాసంస్థల్లో హిజాబ్‌పై విధించిన బ్యాన్‌ను కోర్టు సమర్థించింది. యూనిఫామ్‌ను ధరించడమ నేది ప్రాథమిక హక్కులకు భంగం కాదు అని, కేవలం ఆంక్ష మాత్రమే అవుతుందని కోర్టు తెలిపింది.

వైభవంగా శ్రీరామనవమి మహోత్సవాలు : మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 15: ప్రసిద్ధ పుణ్య క్షేత్రం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు.

సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఎప్రిల్ 10న శ్రీరామనవమిని పురస్కరించుకుని కల్యాణోత్సవాల్లో పాల్గొనేందుకు భక్తులను అనుమతించనున్నట్లు పేర్కొన్నారు.కల్యాణ మహోత్సవం నిర్వహించే మిథిలా స్టేడియాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దాలని దేవాదాయ శాఖ కమిషనర్ కు ఆదేశాలు జారీ చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ఆలయ పరిసరాల్లో వెదురు తడికలతో కూడిన చలువ పందిళ్లను నిర్మించాలన్నారు.

మరోవైపు ఏప్రిల్ 2న శుభకృత్ నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు.గత రెండు సంవత్సరాలు కొవిడ్ నేపథ్యంలో ఆలయ ప్రాంగణంలోనే కోవిడ్ నిబంధనలతో శ్రీరాముని కళ్యాణ వేడుకలను, నిరాడంబరంగా పంచాంగ శ్రవణ కార్యక్రమాలను నిర్వహించామని, ప్రస్తుతం మహమ్మారి తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో కనులపండువలా భక్తుల సమక్షంలో నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు.

వీలైనంత త్వరలో జీవో 111 ఎత్తివేస్తాం : సీఎం కేసీఆర్

హైదరాబాద్, మార్చి 15: వీలైనంత తర్వరలో జీవో 111 ఎత్తివేస్తామని సీఎం కేసీఆర్ అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. మంగళవారం ద్రవ్య వినియమ బిల్లుపై చర్చ సందర్భంగా పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సీఎం మాధానాలిచ్చారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య 111 జీవోను ఎత్తివేయాలని సీఎంను కోరారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ 'సుమారు 1,32,600 ఎకరాల భూమి జీవో పరిధిలో ఉంది. ఎమ్మెల్యే యాదయ్య చెప్పినట్లు 83 గ్రామాలు, ఏడు మండలాలు కలిసి ఉన్నాయి. గతంలో మనకు ఉన్న ట్యాంక్స్ ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ గానీ అక్కడి నుంచి హైదరాబాద్‌కు మంచినీళ్లు తీసుకునేది. తగ్గిపోయింది.. కానీ ఎండాకాలంలో.. అక్కడి నుంచి నీళ్లు తీసుకునే సందర్భం ఉండే.

111 జీవోలో ఆ లేక్స్ కలుషితం కాకుండా ఉండాలంటే బ్యాన్ పెట్టాలని ఆ రోజుల్లో ఉన్న ప్రభుత్వం ఎక్స్‌పర్ట్ కమిటీ నివేదిక నిర్ణయం మేరకు తీసుకున్నది. ఈ రోజు సంతోషంగా తెలియజేస్తున్నా. హైదరాబాద్ నగరానికి ఈ రెండు ట్యాంక్స్ నీళ్లు వాడుకనే అవసరం లేదు. సమస్య పూర్తిగా సమసిపోయింది. సింగూరు నుంచి బంద్ చేశాం. గోదావరి, కృష్ణా నీళ్లు గానీ సఫిషియంట్‌గా తెస్తున్నాం. అదేవిధంగా 40టీఎంసీలు తేవడానికి సుంకిశాల నుంచి నిధులు కూడా మంజూరు చేశాం. అదేవిధంగా పనులు కూడా స్టార్టవుతున్నాయ్.

అదేవిధంగా గోదావరి జలాలు మల్లన్న సాగర్ నుంచి పుష్కలంగా గ్రావిటీ ద్వారానే హైదరాబాద్‌కు వచ్చే అవకాశం ఉంది కాబట్టి ఆ స్కీమ్ అండ్‌వేవ్‌లో ఉన్నది. భవిష్యత్‌లో ఇంకో వంద సంవత్సరాల వరకు హైదరాబాద్‌కు తాగునీటి సమస్య రాదు. 111 జీవో అర్థ రహితం, రిడెండెంట్ కూడా అయిపోయింది. 1.32వేల ఎకరాలకు సంబంధించిన జీవోను ఎత్తివేస్తే ప్రభావితం అవకాశం ఉంటది. చీఫ్ సెక్రెటరీకిని, హెచ్ఎండీఏను రెక్వెస్ట్ చేశాం. మున్సిపల్ డిపార్ట్‌మెంట్ వాళ్లను చూస్తున్నారు. అక్కడ కూడా కఠినంగా గ్రీన్ జోన్, మాస్టర్ ప్లాన్, రోడ్స్.. జీహెచ్ఎంసీ ఎలా అయితే ఉందో.. అదే పద్ధతిలో కొనసాగే విధంగా చర్యలు వీలైనంత త్వరలో జీవో 111ను ఎత్తి వేస్తాం. నిపుణుల కమిటీ నివేదిక కూడా రావాల్సి ఉంది' అని సీఎం కేసీఆర్ అన్నారు.

సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన టీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు

హైదరాబాద్, మార్చి 15: తెలంగాణ రాష్ట్రంలో భారీ స్థాయిలో ఉద్యోగ భర్తీ నోటిఫికేషన్లను విడుదల చేయనున్నట్లు ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుద్యోగ వ్యవస్థకే శాశ్వత పరిష్కారం చూపాడని టీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు అన్నారు. మంగళవారం సీఎం కేసీఆర్ ను కలసి పుష్పగుచ్చాన్ని అందజేసి యావత్ నిరుద్యోగులు, విద్యార్థుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం తుంగ బాలు మాట్లాడుతూ? నిరుద్యోగులంతా కేసీ ఆర్ కు రుణపడి ఉంటారన్నారు. ప్రభుత్వ ఉద్యోగ భర్తీ కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న నిరుద్యోగుల కల సాకారమైం దన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్న అనంతరం అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఒక్కొక్క అంశంలో సంపూర్ణంగా ప్రజలకు న్యాయం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని కొనియాడారు. నూతన ప్రాజెక్టుల నిర్మా ణంతో లక్షల ఎకరాల భూమికి సాగునీటితో పాటు మిషన్ భగీరథ పథకంతో ఇంటింటికీ త్రాగునీటిని సరఫరా చేస్తున్నారని గుర్తు చేశారు. నిధులను సంపూర్ణంగా ప్రజల అభివృద్ధికి ఖర్చు పెడుతున్నారని చెప్పారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం అనేక నూతన పథకాలకు రూపకల్పన చేసి దేశంలోనే నెంబర్ వన్ గా రాష్ట్రాన్ని నిలిపిన ఘనతను కేసీఆర్ సొంతం చేసుకున్నారని ప్రశంసించారు. ఇప్పటికే దాదాపు లక్షా ముప్పై వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిన ప్రభుత్వం తాజాగా, మరో తొంభైవేల ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు ప్రకటించిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు, నిరుద్యోగులంతా టీఆర్ఎస్ వెంటే నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

నీట్ కటాఫ్ స్కోర్‌ను తగ్గించిన కేంద్రం.. పీజీ వైద్యవిద్య ప్రవేశాలకు అవకాశం

వరంగల్, మార్చి 15:: పీజీ నీట్ పరీక్ష కటాఫ్ స్కోర్ తగ్గడంతో అర్హులైన అభ్యర్థులు కాంపిటెంట్ అథారిటీ కోటా సీట్లకు దరఖాస్తు చేసుకోవడానికి కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. యూనివర్సిటీ పరిధిలోని కళాశాలలతో పాటు హైదరాబాద్ నిమ్స్ కళాశాలలో కాంపిటెంట్ అథారిటీ కోటా పీజీ వైద్య సీట్లను ఈ నోటిఫి కేషన్ ద్వారా భర్తీ చేయనున్నారు. నీట్ పీజీ 2021 అర్హత కటాఫ్ స్కోర్‌ను కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ తగ్గించింది. తగ్గిన కటాఫ్ స్కోర్ ఆధారంగా అర్హత సాధించిన అభ్యర్థులు ఈనెల 16 ఉదయం 8 గంటల నుంచి 18 సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తుతో పాటు సంబంధిత ధృవీకరణ పత్రాలను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. దరఖాస్తుల పరిశీలన అనంతరం తుది మెరిట్ జాబితాను విడుదల చేస్తారు. మరిన్ని వివరాలకు WWW.KNRUHS.Telangana.GOV వెబ్‌సైట్‌ను చూడాలని యూనివర్సిటీ వర్గాలు సూచించారు.

పర్సంటైల్ తగ్గించిన కేంద్రం..

కేంద్ర ఆరోగ్య మంత్రి త్వశాఖ నీట్ 2021 పీజీ కటాఫ్ మార్కులను 15 పర్సంటైల్ తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు జనరల్ అభ్యర్థులు 35 పర్సంటైల్

చికిత్స కన్న నివారణే మిన్న - వ్యాక్సినేషన్ ప్రక్రియ

(16 మార్చి 'జాతీయ టీకా దినం' సందర్భంగా)

16 మార్చి 1995న దేశవ్యాప్తంగా 'జోనస్ సాల్క్' కనుగొన్న పోలియో టీకాలను భారత చిన్నారులు అందరికీ ఉద్యమంగా 'ఓరల్ పల్స్ పోలియో డ్రైవ్' ప్రారంభమైంది. భారతదేశ ప్రజారోగ్య చరిత్రలో అత్యంత ప్రధానమైన మైలురాయికి గుర్తుగా ప్రతియేట 16 మార్చిన 'జాతీయ వ్యాక్సినేషన్ దినం (నేషనల్ వ్యాక్సినేషన్ లేదా ఇమ్యునైజేషన్ డే)'ను పాటించుట ఆనవాయితీగా మారింది. జాతీయ టీకా దినం-2022 నినాదంగా 'అందరికీ అందుబాటులో టీకాలు (వ్యాక్సీన్ వర్క్స్ ఫర్ ఆల్)' అనబడే అంశాన్ని తీసుకొని, టీకాలకు భయపడే వారితో పాటు టీకాలను వ్యతిరేకించే వారిని కూడా టీకా పరిధిలోకి తీసుకురావడానికి తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి. పలు ప్రమాదకర వ్యాధులను జీవితకాలం నిరోధించడానికి, ప్రజారోగ్య పరిరక్షణకు, ఆరోగ్య నియంత్రణకు, ప్రాణాలు కాపాడటానికి టీకాలే దివ్య ఔషధాలని ఐరాస - డబ్ల్యూహెచ్ఓ పిలుపునిస్తున్నది. టీకాలతో ఆరోగ్య, ఆర్థిక, సామాజిక ప్రయోజనాలు కూడా కలుగుతాయని, వ్యాధులు సోకకుండా నాటి నేటి వరకు భారతీయుల ఆరోగ్య కవచంగా నవజాత శిశువు నుండే వయోవృద్ధుల వరకు టీకాలు పలు రోగాల పట్ల వ్యాధినిరోధకశక్తిని పెంపొందించడం, జీవితకాలం వ్యాధులు సోకకుండా కట్టడి చేయడం చూస్తున్నాం. గత రెండు ఏండ్లుగా ప్రపంచ మానవాళిని పట్టి పీడిస్తున్న కోవిడ్-19 వ్యాధి సోకకుండా ముందు జాగ్రత్తగా టీకాలు మానవ జాతికి వరాలుగా ఆవిష్కరించబడ్డాయి. 'టీకా పితామహుడి'గా పేరుగాంచిన 'ఎడ్వర్డ్ జెన్నర్' స్మాల్‌ఫాక్స్‌కు టీకా కనుగొన్నారు. 'లూయిస్ పాస్చర్' పరిశోధనల్లో కలరా, ఆన్‌త్రాక్స్ టీకాలు కనుగొనుటలో చురుకైన పాత్రను పోషించారు. ఇండియాలో 19వ శతాబ్దం నుంచి టీకాల ఆవిష్కరణలు జరుగుతున్నాయి. 1940లో పెద్ద ఎత్తున టీకాల ఉద్యమం మె?దలైంది. 1960లో యం.యం.ఆర్ (మీసిల్స్, మంప్స్, రుబెల్లా) టీకా, 1972లో ఏకంగా 'స్మాల్‌ఫాక్స్' నిర్మూలన చేయడం చూశాం. గత అర్ధశతాబ్దంగా ఇండియాలో ట్యుబర్‌క్యులోసిస్(టిబి) సోకకుండా బిసిజి (బాసిల్లే కాల్మెట్-గ్యురిన్) టీకాను తొలిసారి ప్రారంభించారు. టైఫాయిడ్-డిప్తీరియాలు రాకుండా 1978లో టీకాలను ప్రవేశ పెట్టారు. 'ప్రపంచ ఇమ్యునైజేషన్ డే'ను 10 నవంబర్‌న విశ్వ మానవాళి సమైక్యంగా నిర్వహించుకుంటున్నాం.

'మిషన్ ఇంద్రధనుష్' సార్వత్రిక టీకా ఉద్యమం:

1985లో దేశవ్యాప్తంగా 'యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ (యూపిఐ)'ను ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. పోలియో, టెటనస్, రుబెల్లా, మెనిన్‌జైటిస్, డిప్తీరియా, న్యుమోనియా,పెర్‌ట్యుసిస్, మీసిల్స్, మంప్స్, టిబి, హెపటైటిస్-బిలతో (5 ఏండ్ల లోపు పిల్లలకు) పాటు నేడు కరోనా లాంటి భయంకర వ్యాధులకు టీకాలు అందుబాటులో ఉన్నాయి. 12 ఏండ్లు దాటిన పిల్లలకు కూడా కరోనా టీకాలు 16 మార్చి 2022 నుంచి అందుబాటులోకి రానున్నాయి. 'మిషన్ ఇంద్రధనుష్' గొడుగు కింద 2014 డిసెంబర్ నుంచి సార్వత్రిక టీకా పరిధిలోకి మహిళలు, పిల్లలను చేర్చి వ్యాక్సినేషన్ వసతులను ఇళ్ల వద్దనే వేసే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ పథకం ద్వారా 2030 నాటికి టీకాల కొరతతో పిల్లల మరణాలను ఆసాంతం కట్టడి చేయడానికి ప్రణాళికలు వేస్తున్నారు. వ్యాక్సినేషన్‌తోనే రోగాలకు అడ్డుకట్ట వేయగలమని, టీకా పట్ల వ్యతిరేకంగా ఉన్న అమాయక జనులను కూడా టీకాల పరిధిలోని తేవడానికి తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి. టీకాలు ప్రాణాలు కాపాడుతాయి, టీకా భయంతో తీసుకోని యెడల ప్రాణాపాయం కలగవచ్చని నేటి సమాజం ప్రచారం చేయాలి.

దేశవ్యాప్తంగా ఉద్ధృతంగా కోవిడ్-19 టీకా ఉద్యమం:

2019 డిసెంబర్‌లో చైనా, వూహాన్ నగరంలో బయట పడిన బాంబు లాంటి కరోనా వైరస్ భారతదేశంలో 30 జనవరి 2020న తొలి కరోనా కేసు రూపంలో బయట పడింది. ఇండియాలో 13 మార్చి నాటికి 4.3 కోట్ల కరోనా కేసులు, 3.1 కోట్ల రికవరీలు, 5.16 లక్షల మరణాలు నమోదైనాయి. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక కరోనా కేసులు నమోదదైన దేశాల జాబితాలో అమెరికా, ఇండియా, బ్రెజిల్‌లు తొలి మూడు స్థానాలలో ఉన్నాయి. కరోనా అలల తీవ్రత, అధిక వైరస్ వ్యాప్తి రేటు, ఔషధాల కొరత, ఆసుపత్రుల్లో పడకల/వెంటిలేటర్ల/ఆక్సీజన్ సిలిండర్ల కొరత, వలసల వెతలు,విద్యాలయాల మూసివేత, లాక్‌డౌన్‌లతో ఆర్థిక సంక్షోభాలు, ఉద్యోగ ఉపాధుల కోతలు, ప్రగతిరథానికి బ్రేకులు, టీకాలకు వ్యతిరేకించే జనాలు, వైద్యఆరోగ్య లోసుగులు, రవాణ ఇక్కట్లు, గ్రామీణుల వ్యథలు, ప్రజాపంపిణీ వ్యవస్థల అవస్థలు, కోవిడ్-19 అనంతర రుగ్మతలు, టీకా కోరతలు లాంటి అనేక సమస్యలు ప్రపంచ మానవాళి మెడకు చుట్టుకున్నాయి. 16 జనవరి 2021న ప్రారంభమైన కోవిడ్-19 టీకా ఉద్యమం ద్వారా 12 మార్చి 2022 నాటికి 1.8 బిలియన్ల డోసులు అందించారు. దేశంలో 95 శాతం 15 ఏండ్లు దాటిన ప్రజలకు (97 కోట్ల జనాభా) ఒక డోసు, 80 శాతం అర్హతగల ప్రజలకు (81 కోట్ల జనాభా) రెండు డోసులు, 2.1 కోట్ల ప్రజలకు బూస్టర్ డోసుల కోవిడ్-19 టీకాలు అందడం ఓ మహత్తర సాఫల్యతగా చెప్పవచ్చు. సీరమ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా తయారు చేసిన కోవిషీల్డ్ టీకాలు, భారత్ బయోటెక్ తయారు చేసిన కోవాక్సీన్ టీకాలు, డా: రెడ్డి ల్యాబ్స్ తయారు చేసిన స్పుత్నిక్-వి కోవిడ్-19 టీకాలను దేశ ప్రజలు తీసుకున్నారని మనకు తెలుసు.

వ్యాధుల నివారణ, ప్రజారోగ్య పరిరక్షణ, ఆర్థిక సామాజిక వెసులుబాటు లాంటి పలు ప్రధాన ప్రయోజనాలు కలిగిన టీకా ఉద్యమం విజయవంతం కావడానికి చేయూత ఇవ్వవలసిన బాధ్యత మనందరి మీద ఉన్నది. టీకాలను సకాలంలో తయారు చేసిన పరిశోధకులు, ఆవిష్కరించిన శ్రాస్త్రవేత్తలు, అందిస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బంది, సహకరించినా ప్రభుత్వ యంత్రాంగాలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు సమర్పించాల్సిన బాధ్యత ప్రజల మీద ఉన్నది. మన పిల్లలకు సకాలంలో అర్హతగల టీకాలను అందించాల్సిన కనీస కర్తవ్యం తల్లితండ్రులు, కుటుంబ పెద్దల మీద ఉన్నది. వ్యాధి సోకకుండా ముందే జాగ్రత్త పడదాం. 'చికిత్స కన్న నివారణ మిన్న' అని ప్రచారం చేద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

శ్రీ గంధం కేసులో కీలక నిందితులు అరెస్టు

అమరావతి, మార్చి 15:పెనుకొండ ఫారెస్ట్ ఆఫీస్లో శ్రీగంధం చెక్కల చోరీ కేసులో మరో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. వీరి నుండీ రూ. 16 లక్షల విలువ చేసే శ్రీగంధం ఆయిల్ , 14 సంచుల శ్రీగంధం చెక్కలు, 4 సెల్ ఫోన్లు, రూ. 2,600 నగదు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ. 27 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.

ఈ ఏడాది జనవరి 24న ఇదే కేసులో ఏడుగుర్ని అరెస్టు చేసి 68 సంచుల శ్రీగంధం చెక్కులు, రెండు ఐచర్ లారీలు, కారు, 3 కార్లు స్వాధీనం చేసుకున్నారు. పెనుకొండ ఫారెస్టు ఆఫీస్ లో చోరీ అయిన 92 శ్రీగంధం చెక్కుల సంచులు, శ్రీగంధం ఆయిల్ కేసులో తాజాగా స్వాధీనం చేసుకున్న వాటితో కలిపి 82 సంచుల శ్రీగంధం చెక్కలు, శ్రీగంధం ఆయిల్ స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు పెనుకొండ డీఎస్పీ ఎన్ రమ్య వివరాలు వెల్లడించారు.

భూ పరిరక్షణ ఉద్యమానికి కరేబియన్ దేశాల మద్దతు - ఇండియాతో ఒప్పందాలు

న్యూఢిల్లీ, మార్చి 15:భూ పరిరక్షణ ఉద్యమానికి శ్రీకారం చుట్టారు ఇషా ఫౌండేషన్ వ్యవస్థాపకులు సద్గురు జగ్గీ వాసుదేవ్. ఈ ఉద్యమానికి ప్రపంచవ్యాప్తంగా మద్దతు లభిస్తోంది. మార్చి 21 నుండి ప్రారంభమయ్యే 'సేవ్ సాయిల్' ప్రచారంలో భాగంగా యూరప్, మధ్య ఆసియా, పశ్చిమాసియా మరియు భారతదేశం అంతటా సద్గురు 30,000 కి.మీ మోటార్ సైకిల్ రైడ్‌ను ప్రారంభించే ముందు కరేబియన్ దేశాల ప్రభుత్వాధినేతలు .. మంత్రులు ఈ ఎమ్ఒయుపై సంతకం చేశారు. 75 రోజుల ప్రయాణం, భారతదేశంఏ75 (భారత స్వాతంత్ర్యం 75 సంవత్సరాలు) ప్రతిబింబిస్తుంది. లండన్‌లో ప్రారంభమై జూన్ 4న న్యూఢిల్లీలో ముగుస్తుంది. 24 దేశాలను కవర్ చేస్తుంది.

నేల తల్లిని కాపాడేందుకు ఆయన చేపట్టిన ఈ ఉద్యమానికి కరేబియన్ దేశాలు మద్దతు తెలుపుతున్నాయి. ఈ క్రమంలోనే పలు దేశాలు ఒప్పందం కుదుర్చుకుంటున్నాయి. ఇప్పటివరకు 6 కరేబియన్ దేశాలు సద్గురు నేతృత్వంలోని నేలను రక్షించే ఉద్యమంలో చేరాయి. దీని కోసం ఆయనతో కలిసి ముందుకు సాగడానికి అవగాహన ఒప్పందాలపై సంతకం చేశాయి. సద్గురు జగ్గీవాసుదేవ్ తో కలిసి నేలను పరిరక్షించే ఉద్యమంలో ఆరు కరేబియన్ దేశాలు..

ఆంటిగ్వా అండ్ బార్బుడా, డొమినికా, సెయింట్ లూసియా, సెయింట్ కిట్స్ అండ్ నెవిస్, గయానా, బార్బడోస్ లు చేరాయి. ఆయా దేశాలు నాయకులు సద్గురుతో ప్రారంభించిన రాజీలవ రానీతిశ్రీ ఓనీలవఎవనిబి లో కలిసి ముందుకు సాగడానికి ఒప్పందంపై సంతకాలు చేశారు. మట్టి క్షీణతను తిప్పికొడుతూ.. నేల తల్లి రక్షణకు కృషి చేస్తూ.. దీర్ఘకాలిక ఆహారాన్ని అందించడానికి తమ దేశాలలో ఖచ్చితమైన చర్యను ప్రారంభించాలని ఒప్పందం సందర్భంగా వారు ప్రతిజ్ఞ చేశారు.

నెల పరిరక్షణ, ఆహారం, ప్రజల ఆరోగ్యం వంటి విషయాలను ప్రస్తావిస్తూ.. సద్గురు రాజీలవ రానీతిశ్రీ ఓనీలవఎవనిబి ను ప్రారంభించారు. ఈ నెల 12న నాలుగు కరేబియన్ దేశాలు నేల పరిరక్షణ ఉద్యమంలో భాగం కావడానికి సద్గురుతో ఆయా దేశాల నాయకులు ఒప్పందం చేసుకున్నారు. వాటిలో ఆంటిగ్వా , బార్బుడా, డొమినికా, సెయింట్ లూసియా , సెయింట్ కిట్స్ , నెవిస్ లు ఉన్నాయి. నేల ఆరోగ్యం కోసం ప్రపంచం మద్దతు తెలుతుపూ.. చర్యలు తీసుకోవడం, నేలలను కనీసం 3-6% సేంద్రియ పదార్థం ఉండేలా రక్షించడం, పెంపొందించడం మరియు నిలబెట్టుకోవడం కోసం ప్రపంచవ్యాప్తంగా విధాన మార్పును నడపడం ఉద్యమం అనేది ఈ ఉద్యమం ప్రధాన లక్ష్యం.

ఏపీ కేబినెట్ విస్తరణకు రంగం సిద్ధం.. ఈ నెల 27న రాజీనామా చేయనున్న మంత్రులు!

అమరావతి, మార్చి 15:ఏపీ కేబినెట్ విస్తరణకు సీఎం జగన్ రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఈ నెలలోనే మంత్రివర్గ విస్తరణ జరగనుంది. ప్రస్తుతం కేబినెట్ లో ఉన్న మంత్రి పదవులు కోల్పోనున్న అమాత్యులను ఈ నెల 27 న రాజీనామా చేయాలని సీఎం జగన్ కోరనున్నారు. అయితే, పెద్దిరెడ్డి , కొడాలి నాని, పేర్ని నానిలు కొనసాగించే అవకాశం ఉంది.

ఇక, బుగ్గన, బాలినేనిలలో ఒకరికి ఛాన్స్ దక్కే అవకాశం ఉంది. ఇక,కొత్త మంత్రులు ఉగాది రోజున బాధ్యతలు స్వీకరించనున్నారు. అలాగే, హోమ్ మంత్రి పదవి మళ్ళీ మహిళకే దక్కే అవకాశం ఉంది. కొత్త కేబినెట్ లో ఐదుగురు ఉప ముఖ్యమంత్రులు ఉండే ఛాన్స్ ఉంది. 50 శాతం మంత్రి పదవులు బీసీలకు, 33 శాతం మంత్రి పదవులు మహిళలకు కేటాయించనున్నట్లు సమాచారం. ఇక, సీనియర్ మంత్రి బొత్సకు పార్టీ రీజినల్ కమిటీ బాధ్యతలు అప్పగిస్తారని తెలుస్తోంది. 25 జిల్లాలకు మంత్రి పదవులు ఇచ్చేలా సీఎం జగన్ ప్లాన్ చేశారు. తొలిసారి గెలిచిన ఎమ్మెల్యేలకు కూడా మంత్రి పదవులు దక్కేఅవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. విజయవాడలోని పార్టీ కేంద్రాలయ కార్యాలయ బాధ్యతలు విజయ సాయి రెడ్డికి అప్పగించారు.

ప్రతి ఇంటికి మంచినీరు.. సీఎం సంకల్పం

హైదరాబాద్, మార్చి 15:మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి మంచి నీటి సరఫరా చేయాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 28వ డివిజన్‌లోని సప్తగిరి కాలనీలో మంచి నీటి పైపులైన్ పనులకు సోమవారం సాయంత్రం మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. నగర శివారు ప్రాంతాలైన మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, మేడ్చల్, రాజేంద్రనగర్ నియోజకవర్గంలో రూ.1200 కోట్లతో 250 కిలో మీటర్ల మేరకు పైపులైన్ వేయిస్తున్నట్లు పేర్కొన్నారు. పైపులైన్ పనులు పూర్తయితే నీటి సమస్య తీరుతుందని అన్నారు. పైపులైన్ పనులకు కాలనీ వాసులు సహకరించాలని కోరారు. ఏదైనా సమస్య వస్తే మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు చొరవ తీసుకొని పరిష్కరించాలని సూచించారు. ఈ పైపులైన్ పనులు పూర్తయితే 2.70లక్షల కుటుంబాలకు నీటి సమస్య ఉండదని తెలిపారు. ఆగస్టులోపు పైపులైన్ పనులను పూర్తి చేయాలంటూ మంత్రి కేటీఆర్ సూచించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, స్థానిక కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్, కార్పొరేటర్లు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, వాటర్ వర్క్స్ అధికారులు, టీఆర్ఎస్ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీఅరుణా చలేశ్వర స్వామి ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు

నందిహిల్స్‌లో ఉన్న శ్రీఅరుణా చలేశ్వర స్వామి ఆలయంలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కార్పొరేటర్లు సిద్దాల లావణ్య బీరప్ప, ధనలక్ష్మి రాజు, కార్పొరేటర్లు, పాల్గొన్నారు.

ఏపీ అసెంబ్లీ నుంచి 11మంది టీడీపీ ఎమ్మెల్యేల సస్పెన్షన్

అమరావతి, మార్చి 15:పీ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. ఈ సమావేశాల్లో తెలుగుదేశం పార్టీకి చెందిన 11 ఎమ్మెల్యేలు పదేపదే సభను అడ్డుకోవడంతో స్పీకర్ తమ్మినేని సీతారాం వారిని సస్పెండ్ చేశారు. అసెంబ్లీ నుంచి 11 మంది టీడీపీ ఎమ్మెల్యేలను ఒక రోజు పాటు సస్పెండ్ చేశారు. సస్పెండ్ అయ్యాక ఐదుగురు ఎమ్మెల్యేలు సభ నుంచి బయటకు వెళ్లకుండా అక్కడే ఉండి తమ నిరసనను కొనసాగించారు. జంగారెడ్డి గూడెం మరణాలపై చర్చ చేపట్టాలని నినాదాలు చేశారు. మార్షల్స్‌తో సభ నుంచి వారిని బయటకు పంపించారు. అనంతరం మిగిలిన టీడీపీ ఎమ్మెల్యేలు సస్పెన్షన్‌కు వ్యతిరేకంగా సభలో నినాదాలు చేయసా గారు. అసెంబ్లీ నుంచి ఒకరోజు పాటు సస్పెండ్ అయిన టీడీపీ ఎమ్మెల్యేల్లో నిమ్మకాయల చినరాజప్ప, వెలగపూడి రామకృష్ణబాబు, బెందాళం అశోక్, గొట్టిపాటి రవికుమార్, ఆదిరెడ్డి భవాని, గణబాబు, జోగేశ్వరరావు, గద్దె రామ్మోహన్, ఎం.రామరాజు, ఏలూరి సాంబశివరావు, అనగాని సత్యప్రసాద్‌లు ఉన్నారు. ఏపీ అసెంబ్లీలో ఎమ్మెల్యేల ప్రవర్తనపై కొత్త రూలింగ్ ప్రవేశపెట్టారు. ఈ కొత్త రూలింగ్ ప్రకారం.. సభలో ఎవరైనా సభ్యులు సభా కార్యాకలాపాలకు అడ్డుపడితే వారు సస్పెండ్ అవుతారు. మంగళవారం (మార్చి 15) ఏపీ అసెంబ్లీలో సభను హుం దాగా నడిపేందుకు కొత్త రూల్ తీసుకొచ్చి నట్టు గడికోట శ్రీకాంత్ రెడ్డి వెల్లడించారు. కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తున్నారనే కారణంగా శాసనసభ వ్యవహారాల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సభ్యుల సస్పెన్షన్ తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. ఈ నేపథ్యంలో సభా కార్యాకలాపాలకు అడ్డుపడిన టీడీపీ ఎమ్మెల్యేలను అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేశారు.

మెగా బుక్ పార్క్ ఏర్పాటు చేయనున్న తమిళనాడు సర్కార్

తమిళనాడు, మార్చి 15: తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం స్థలం ఎంపిక చేసి రాష్ట్రంలో మెగా బుక్ పార్క్‌ను నిర్మిస్తుందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ప్రకటించారు. చెన్నైలోని కలైవ్నార్ అరగంలో తమిళ పండితులు, సామాజిక కార్యకర్తలకు రాష్ట్ర ప్రభుత్వ బహుమతుల ప్రదానం అనంతరం ఆయన ఈ ప్రకటన చేశారు. తన దివంగత తండ్రి, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఎం. కరుణానిధి మెగా బుక్ పార్క్ ఆలోచనను రూపొందించారని, అయితే చాలా కారణాల వల్ల అది కార్యరూపం దాల్చలేదని స్టాలిన్ పేర్కొన్నారు. ఈ భారీ బుక్ పార్క్ పుస్తక దుకాణాలు, ప్రింటర్లు, ప్రచురణకర్తలు, రచయితలు .. రచయితలకు వేదికగా ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన పుస్తక పబ్లిషర్‌లు ఈ భారీ బుక్ పార్క్‌లో దుకాణాలు ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. భవిష్యత్‌లో ఈ బుక్ పార్క్ ఆలోచనల మార్పిడికి వేదికగా, సాంస్కృతిక, సాహిత్య సంభాషణలకు వేదికగా నిలుస్తుందని ఆయన తెలిపారు. పార్క్‌లో ఆచరణాత్మకంగా అన్ని కొత్త పుస్తకాలు అందుబాటులో ఉంటాయని, పార్కుకు అవసరమైన సహాయాన్ని ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు.

ఉగాది నుంచి వలంటీర్లకు సన్మానం: జగన్

అమరావతి, మార్చి 15:: ఉగాది నుంచి వలంటీర్లకు సన్మానం చేస్తున్నామని సీఎం జగన్ తెలిపారు. అసెంబ్లీ కమిటీ హాలులో జగన్ అధ్యక్షతన వైసీపీ శాసనసభాపక్ష సమావేశం జరిగింది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేలు అంతా కూడా ప్రజల్లోకి వెళ్లాల్సిన బాధ్యత ఉందన్నారు. అందుకే ఎల్పీ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. మన ఇళ్లదగ్గర మనం కూర్చోవడం, ప్రజలు మనల్ని కలవడం అన్నదానికి ఇకపై పుల్‌స్టాప్ పెట్టాలని ఆయన సూచించారు. గ్రామాల్లోకి వెళ్లాల్సిన కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని ఆయన నిర్దేశించారు. ఉగాది నుంచి వలంటీర్లకు సన్మానం చేస్తున్నామన్నారు. వారి సేవలకు అవార్డులు ఇస్తున్నామని ఆయన తెలిపారు. వారు బాగా చేసిన మంచి పనులకు చాలామంది వలంటీర్లకు మనం పారితోషికం, మెడల్ ఇవ్వడం చేస్తున్నామన్నారు. సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్రాల కింద అవార్డులు ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఏప్రిల్ 2నుంచి ఉగాది రోజున జరిగే ఈ కార్యక్రమం నెలరోజుల పాటు సాగుతుందన్నారు. ప్రతి ఊరికీ వెళ్లి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాల్గొనాలని ఆయన ఆదేశించారు.

కాంగ్రెస్ అధిష్టానానికి షాక్ - గోవా అధ్యక్షుడు 'గిరీష్ చోడంకర్' రాజీనామా

అమరావతి, మార్చి 15:కాంగ్రెస్ కి కష్టాలు తప్పేలా లేవు. గోవా కాంగ్రెస్ అధ్యక్షుడు గిరీష్ చోడంకర్ తన పదవికి రాజీనామా చేసి అధిష్టానానికి షాక్ ఇచ్చారు.చోడంకర్ తన రాజీనామాను ఏఐసీసీకి పంపినట్లు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ గోవా డెస్క్ ఇన్‌చార్జి దినేష్ గుండూరావు మీడియాకు వెల్లడించారు. 40 మంది సభ్యులున్న గోవా అసెంబ్లీకి ఇటీవల జరిగిన ఎన్నికల సమయంలో చోడంకర్ కాంగ్రెస్‌కు సారథ్యం వహించారు. కాంగ్రెస్ 11 సీట్లు గెలుచుకోగలిగింది. దాని మిత్రపక్షం గోవా ఫార్వర్డ్ పార్టీ ఒక స్థానాన్ని దక్కించుకుంది. అయితే బీజేపీ 20 స్థానాలను కైవసం చేసుకుని అతిపెద్ద పార్టీగా అవతరించింది. గత గురువారం ఎన్నికల ఫలితాలు ప్రకటించిన తర్వాత, చోడంకర్ తన పార్టీ పేలవమైన ప్రదర్శనకు నైతిక బాధ్యత వహిస్తూ వైదొలగాలనే నిర్ణయాన్ని ప్రతిపాదించారు.చోడంకర్ రాజీనామా ఆమోదం పొందుతుందని, ఆయన స్థానంలో కొత్త వ్యక్తి పార్టీ పగ్గాలు చేపడుతారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. "సంకల్ప్ అమోంకర్, అలిక్సో సిక్వేరా మరియు ఎల్విస్ గోమ్స్ వంటి నాయకులు గోవా కాంగ్రెస్ చీఫ్ రేసులో ముందంజలో ఉన్నారని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అమోంకర్ .సిక్వేరా .గెలుపొందగా, మాజీ బ్యూరోక్రాట్ అయిన గోమ్స్ పనాజీ అసెంబ్లీ స్థానం నుంచి ఎన్నికల్లో ఓడిపోయారు.

తెల్ల బంగారానికి కాసుల వర్షం.. క్వింటాల్ పత్తి ధర రూ.10 వేలు

వరంగల్, మార్చి 15 వరంగల్ జిల్లాలో తెల్ల బంగారానికి కాసుల వర్షం కురుస్తున్నది. పత్తికి ధర రోజురోజుకి ఎగబాకుతోంది. మంగళవారం వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో రికార్డు స్థాయిలో క్వింటాల్ పత్తి ధర రూ. 10,235 ధర పలికింది. జనగామ జిల్లా పాలకుర్తి మండలం జఫర్‌గడ్ గ్రామానికి చెందిన రైతు 17 బస్తాల పత్తిని మార్కెట్‌కు తెచ్చాడు. దీనికి ఖరీదుదారులు గరిష్ట ధర రూ. 10,235 నిర్ణయించారు. మార్కెట్ లో ఇప్పటివరకు పత్తికి ఇదే అత్యధిక ధర అని మార్కెట్ వర్గాలు తెలిపాయి.

భానుడి ప్రతాపం.. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

హైదరాబాద్, మార్చి 15:మార్చిలోనే భానుడు ప్రతాపం చూపిస్తున్నాడు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. గరిష్ట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు పెరిగింది. అదేవిధంగా తేమ శాతం 55 డిగ్రీలు, కనిష్టంగా 43 డిగ్రీలు ఉంటుంది. ఉత్తర వాయువ్య దిశ నుండి వేడిగాలులు వీస్తుండటంతో ఎండ తీవ్రత అధికంగా ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. పరిస్థితులు ఇలాగే ఉంటే ఏప్రిల్‌లో 45 డిగ్రీలకు పెరిగే అవకాశం ఉంది. గత ఏడాది అత్యధికంగా 45 డిగ్రీలు నమోదైంది. అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో చెరుకు రసం, కలింగర, కర్బూజ పండ్ల దుకాణాల ముందు జనం క్యూ కడుతున్నారు. అలాగే కూలర్లు, ఏసీలకు డిమాండ్ పెరిగింది.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

ఎండ తీవ్రతకు గురి కాకుండా, వడదెబ్బకు తీసుకోవా ల్సిన జాగ్రత్తలపై జల్లా విపత్తుల నిర్వహణ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ ఎన్ అవినాష్ జయసింహ ప్రత్యేకంగా వివరాలు వెల్లడించారు. తలనొప్పి, తల తిరగడం, తీవ్రమైన జ్వరం కలిగివుండటం, మత్తు నిద్ర, ఫిట్స్, పాక్షిక, పూర్తిగా అపస్మారక స్థితి ఉండటం, ప్రజలు నిత్యం స్థానిక వాతావరణ సమాచారం తెలుసుకుంటూ అప్రమత్తంగా ఉండాలి. బయటకు వెళ్లిన సమయంలో రుమాలు కానీ, టోపీ కానీ ధరించాలి.

దాహం వేయకపోయినా తరచుగా నీళ్లు తాగాలి, ఉప్పు కలిపిన మజ్జిగ కానీ, గ్లూకోజ్, ఓఆర్ఎస్ కలిపిన నీటిని తాగవచ్చు. వడదెబ్బకు గురైన వారు సాధారణ స్థితి లేని పక్షంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లాలి. ఎండలో నుండి వచ్చిన వెంటనే నీరు కానీ, నిమ్మరసం కానీ, కొబ్బరి నీళ్లు కానీ తాగాలి. తీవ్రమైన ఎండలో బయటకు వెళ్లినప్పుడు తల తిరుగుట, వాంతులు ఇతరత్రా అనారోగ్య సమస్యలు ఏర్పడితే వెంటనే వైద్యులను సంప్రదించాలి.

ఎండలో గొడుగు లేకుండా వెళ్లరాదు. వేసవికాలంలో నలుపురంగు, మందంగా ఉండే దుస్తులు ధరించరాదు, బాలింతలు, చిన్నపిల్లలు, వృద్ధులు ఎండ ఎక్కువగా ఉన్నప్పుడు బయట తిరగరాదు, వీరిపై ఎండ ప్రభావం త్వరగా ఉంటుంది. జిల్లాలో రానున్న 48 గంటల్లో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని డీపీఎం తెలిపారు.

55వేల జనాభా ఉన్న చోట ఎవరైనా సారా కాస్తారా- సీఎం జగన్

అమరావతి, మార్చి 15:అక్రమ మద్యాన్ని అడ్డుకోవడానికి ప్రత్యేక వ్యవస్థని తెచ్చామని సీఎం జగన్ అన్నారు. నాటు సారా కాసే వాళ్ల మీద 13వేల కేసులు నమోదు చేశామన్నారు. అక్రమ మద్యాన్ని అడ్డుకోవడానికి ప్రత్యేక వ్యవస్థని తెచ్చామన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు పొంతనలేని మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అసెంబ్లీలో టీడీపీ సభ్యులు హుందాగా ప్రవర్తించాలని తెలిపారు. సాధారణ మరణాలపై తప్పుడు రాజకీయం చేస్తున్నారన్నారు. 55వేల జనాభా ఉన్న చోట ఎవరైనా సారా కాస్తారా అని ప్రశ్నించారు సీఎం. నిషా ఎక్కువగా ఉన్న ప్రాంతంలో సారా తయారీ సాధ్యమా అన్నారు. మారు మూల గ్రామాల్లో నాటుసారా కాస్తారు అంటే నమ్మొచ్చని తెలిపారు. నాటుసారా కాసే వారిపై మా ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందన్నారు. నాటుసారా కాసే వాళ్లపై 13వేల కేసులు నమోదు చేశామని చెప్పారు. అక్రమ మద్యాన్ని అడ్డుకోవడానికి ప్రత్యేక వ్యవస్థని తెచ్చామన్నారు. చంద్రబాబు పొంతనలేని మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మరో పదేళ్లు ఆయనే సీఎం.. అప్పుడే స్వర్ణాంధ్ర సాధ్యం: నటుడు సుమన్

అమరావతి, మార్చి 15:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పై సినీ నటుడు సుమన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వైఎస్ జగన్ మరో రెండు సార్లు సీఎంగా కొనసాగితే రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారుతుందని అన్నారు. మూడు దఫాలు ముఖ్యమంత్రిగా ఒకరే ఉండేలా ప్రజలు అవకాశం ఇస్తే అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. సోమవారం విజయవాడలోని జవహర్ ఆటోనగర్‌లో ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీలేదని, వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నవరత్నాల పథకాలతో పేదల్లో చిరునవ్వును నింపిందని చెప్పారు.

ఇక, సినిమా టికెట్ ధరలపై ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా దానికి తామంతా కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. సినిమా పరిశ్రమ బాగుండాలని ప్రభుత్వం సాధ్యమైనంత ఎక్కువే చేసిందని సుమన్ అన్నారు. బయ్యర్లు బాగుంటే సినిమా ఇండస్ట్రీ బాగుంటుందని చెప్పారు. సినిమాల్లోకి వెళ్లాలని ఓ మెకానిక్ సలహా ఇవ్వడంతోనే తాను ఈ రంగానికి వచ్చానని, అందుకే మెకానిక్‌లంటే తనకు అభిమానమని తెలిపారు. ఆటోనగర్‌కు చెందిన అబ్దుల్ కలాం తన మంచి మిత్రుడని సమన్ తెలిపారు.

నూనె కృత్రిమ కొరత సృష్టిస్తే క్రిమినల్ కేసులు.. అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్స్‌లు రద్దు

న్యూఢిల్లీ, మార్చి 15:వంట నూనెకు కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తే క్రిమినల్ కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని ఒంగోలు జిల్లా సంయుక్త కలెక్టర్ జె.వెంకటమురళి హెచ్చరించారు. వంట నూనె హోల్‌సేల్, రిటైల్ ఏజెన్సీల అసోసియేషన్ నాయకులతో సోమవారం స్థానిక ప్రకాశం భవనంలోని తన ఛాంబరులో ఆయన అత్యవసర సమావేశం నిర్వహించారు. వంట నూనె కంపెనీలు, సరఫరాదారులు లాభాలు ఆశించకుండా సాధారణ ధరకు విక్రయించాలని జె.సి.మురళి తెలిపారు. ప్రభుత్వానికి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని ఆయన సూచించారు. నల్లబజారులో అధిక ధరలకు వంటనూనెను అక్రమంగా విక్రయిస్తే వారి లైసెన్స్‌లు రద్దు చేస్తామన్నారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని సాకుగా చూపి నూనె కంపెనీదారులు అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపణలపై ప్రభుత్వం స్పందించిందన్నారు. స్థిరమైన మార్గదర్శకాలతో ఈనెల 11న జి.వో. నెం.4ను జారీ చేసిందన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వంటనూనె హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులు తక్షణమే తమ ఏజెన్సీ పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి రోజు వారికి వచ్చే నూనె, వారివద్ద నిల్వలను ప్రభుత్వం ప్రవేశపెట్టిన వెబ్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. ఆసంస్థలు నమోదు చేసిన వివరాల ఆధారంగా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, పుడ్‌సేఫ్టీ అధికారులు, తూనికలు మరియు కొలతలు అధికారులు బృందాలుగా ఏర్పడి నిరంతరం తనిఖీలు చేయాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు.

ప్రభుత్వం సూచించిన ప్రమాణాలు పాటించడంపై అధికారులు డికాయ్ ఆపరేషన్ పక్కాగా నిర్వహించాలని జెసి ఆదేశించారు. హోల్‌సేల్ వ్యాపారుల వద్ద 500 క్వింటాల్ల వంట నూనె, 2000 క్వింటాల్ల నూనె విత్తనాలకు మించి ఉండరాదన్నారు. రిటైల్ వ్యాపారుల వద్ద 30 క్వింటాళ్ల వంటనూనె, 100 క్వింటాళ్ల వంటనూనె విత్తనాలు మాత్రమే ఉండాలని ఆయన చెప్పారు. యుద్ధాన్ని సాకుగా చూపి అధిక ధరలకు వంటనూనె విక్రయించడం నేరమన్నారు. ఎమ్మార్పీ ధరలకంటే అధికంగా విక్రయిస్తే కేసు నమోదు చేస్తామన్నారు. నూనె ప్యాకట్లపై ఎమ్మార్పీ ధరలను తుడిచివేయడం, కృత్రిమ కొరతను సృష్టించడం, అక్రమ నిల్వలను ఉంచితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నూనె తరలించే వాహనాలను ట్రాకింగ్ చేస్తామన్నారు. ప్రస్తుతం కంపెనీలు ప్యాకింగ్ లేకుండా విడిగా విక్రయిస్తున్నాయని వ్యాపారులు జెసికి వివరించారు. వాటి ధరలను ప్రభుత్వం సూచించిన మేరకు విక్రయించాలని ఆయన తెలిపారు.

దేశంలోని అన్ని రాష్ట్రాలకు సంపదలో వాటా రావాల్సిందే - కాంగ్రెస్ ఎమ్మెల్యే భట్టి

హైదరాబాద్, మార్చి 15:తెలంగాణ రాష్ట్రం పట్ల కేంద్రం వివక్ష చూపడం సరికాదని కాంగ్రెస్ ఎమ్మెల్యే భట్టి విక్రమార్క అన్నారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా 171 కాలేజీలు మంజూరు చేస్తే తెలంగాణకు ఒక్కటి కూడా ఇవ్వరు. ఒక్కో మెడికల్ కాలేజీకి రూ. 200 కోట్లు కేటాయించారు. ఒక వేళ మనకు ఒక కాలేజీని కేటాయించినా బాగుండేది కదా అన్నారు. నవోదయ విద్యాలయాల కేటాయింపుల్లోనూ కేంద్రం తెలంగాణ పట్ల నిర్లక్ష్యం వహిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ పిల్లలు ఏం చదువుకోవద్దా? అని నిలదీశారు. దేశంలోని అన్ని రాష్ట్రాలకు సంపదలో వాటా రావాల్సిందేనని స్పష్టం చేశారు. ట్రిపుల్ ఐటీలు, ఐఐటీ, ఐఐఎంలు మనకు ఎందుకు ఇవ్వరు ఎయిమ్స్ కు నిధులు ఇవ్వరు, ఐటీఐఆర్‌ను ఇవ్వలేదు, నిమ్జ్ వంటి ప్రాజెక్టులకు నిధుల్లేవు. తెలంగాణలోని ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వకపోవడం దారుణం. ఈ దేశంలో సృష్టించబడుతున్న సంపద తెలంగాణ రాష్ట్రానికి కూడా రావాల్సిందే. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటుపరం చేయడం కేంద్రానికి తగదన్నారు. ఈ దేశ సంపదను బీజేపీ అమ్మేస్తోందని ఆరోపించారు.

భజనపరులదే ఈ యుగం - అంబేద్కర్ మిషన్ కు కట్టుబడి ఉన్నాం - మాయావతి

న్యూఢిల్లీ, మార్చి 15:దళితులు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం బీఎస్పీ ఉద్యమం చేస్తోందని ..వారందరూ వారి వారి కాళ్ల మీద నిలబడే వరకు ఈ ఉద్యమం కొనసాగుతూనే వుంటుందన్నారు బీఎస్పీ అధినేత్రి మాయావతి. ఇప్పుడు అంతా చెంచాల యుగమే. ఈ యుగంలో అంబేద్కర్ మిషన్‌కు కట్టుబడి ఉండటం కష్టమే. బహుజన ఉద్యమం కారణంగానే బీఎస్పీ యూపీలో ఘన విజయం సాధించింది. ఇకపై కూడా ఇలాగే పోరాటాలు చేస్తాం. మా సిద్ధాంత పునాదులపైనే పోరాటం చేస్తాం. ఇదే కాన్షీరాంకు ఇచ్చే నిజమైన నివాళి అని మాయావతి పేర్కొన్నారు. ఇప్పటి యుగమంతా భజనపరుల మాయావతి ఎద్దేవా చేశారు. ఇంతటి భజనపరులు, చెంచాల యుగంలో బాబా సాహెబ్ అంబేద్కర్ మిషన్‌ను, కలలను ముందుకు తీసుకెళ్లడం కష్టమైన పనేనని అన్నారు. అయినా? తాము అంబేద్కర్ మిషన్‌ను ముందుకు తీసుకెళ్తూనే వుంటామని ఆమె స్పష్టం చేశారు. బీఎస్పీ సిద్ధాంతకర్త, వ్యవస్థాపకులు కాన్షీరాం జయంతిని పురస్కరించుకొని మాయావతి ఈ వ్యాఖ్యలు చేశారు.

'నవ్య భారతీయ మహిళ' అన్న ఇతివృత్తంతో విజయవంతంగా ముగిసిన ఉత్సవం

న్యూఢిల్లీ, మార్చి 15:ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ పేరిట నిర్వహిస్తున్న వేడుకల్లో భాగంగా, కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ పరిధిలోని గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన విశేష వారోత్సవం 2022 మార్చి 7నుంచి 13వరకూ జరిగింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగిన వారంలోనే ఈ ఉత్సవాన్ని కూడా నిర్వహించారు. 'నయే భారత్ కీ నారీ (నవ్య భారతీయ మహిళ)' అన్న ఇతివృత్తంతో ఈ విశేష వారోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా మహిళల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తూ కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పలు రకాలైన కార్యక్రమాలను, కార్యకలాపాలను నిర్వహించారు. దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన (డి.డి.యు.-జి.కె.వై.), గ్రామీణ స్వయంఉపాధి శిక్షణాసంస్థ (ఆర్.సెటీ), దీన్ దయాళ్ అంత్యోదయ- జాతీయ గ్రామీణ జీవనోపాధి పథకం (డి.ఎ.వై.-ఎన్.ఆర్.ఎల్.ఎం.), ప్రధానమంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ్ (పి.ఎం.ఎ.వై.-జి.), మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, రూర్బన్ తదితర పథకాల కింద ఈ కార్యక్రమాలన్నింటినీ నిర్వహించారు

ఈ కార్యక్రమం కింద, 'మహిళా ప్రయోజనాల ప్రాధాన్యం'తో 174 శిబిరాలను దేశవ్యాప్తంగా నిర్వహించారు. డి.డి.యు.-జి.కె.వై. పథకం కింద 2022, మార్చి 7న ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ తరహా శిబిరాల ద్వారా దేశవ్యాప్తంగా 4,281మంది మహిళా అభ్యర్థులను విజయవంతంగా సమీకరించగలిగారు. అసిస్టెంట్ బ్యూటీ థెరపిస్టు, స్వయం ఉపాధితో కూడిన టైలరింగ్, సింపుల్ టైలరింగ్ తదితర కోర్సుల్లో నమోదు చేయడానికి పలువురు మహిళా అభ్యర్థుల సమీకరణ జరిగింది. ఈ పథకం కింద శిక్షణ పొందే మొత్తం అభ్యర్థుల్లో మూడింట ఒక వంతు మంది మహిళలే ఉండేలా చూస్తూ అభ్యర్థుల ఎంపిక జరగాలని డి.డి.యు.-జి.కె.వై. పథకం నిర్దేశిస్తోంది. ఈ పథకం కింద 15నుంచి 35ఏళ్ల వయస్సున్న గ్రామీణ పేద యువజనులను నమోదు చేయాలన్నది లక్ష్యం అయినప్పటికీ, మహిళలకు మాత్రం గరిష్ట వయోపరిమితిని 45 సంవత్సరాలుగా నిర్ణయించారు.

మహిళా ప్రయోజనాలే లక్ష్యంగా కలిగిన కొత్త కోర్సులను గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థలు (ఆర్.సెటీలు) 2022, మార్చి 7వ తేదీన దేశవ్యాప్తంగా ప్రారంభించాయి. అగరబత్తీల తయారీ, సాఫ్ట్ టాయ్ తయారీ-అమ్మకం, ఊరగాయలు, మసాలా పొడి తయారీ, బ్యూటీ పార్లర్ నిర్వహణ,-కాస్ట్యూమ్ జ్యువెలరీ ఉద్యమీ తదితర విభాగాల కోర్సుల్లో కొత్త బ్యాచులను ప్రారంభించారు. ఆర్.సెటీ పథకం కింద, మొత్తం 64 శిక్షణా కోర్సుల్లో పదింటిని ప్రత్యేకంగా మహిళా అభ్యర్థులకోసమే నిర్వహించారు. ఈ రోజు వరకూ, ఈ పథకం కింద 26.28 లక్షల మంది మహిళా అభ్యర్థులకు శిక్షణ అందించారు. వారిలో 18.7 లక్షలమంది మహిళలు విజయవంతంగా శిక్షణ పూర్తి చేసి, తమ జీవితంలో స్థిరపడ్డారు.

'నయే భారత్ కీ నారీ (నూతన భారతీయ మహిళ)' అన్న స్ఫూర్తితో ఔత్సాహిక, క్రియాశీలకు మహిళలకు వందనాలు తెలుపుతూ, దీన్ దయాళ్ అంత్యోదయ-జాతీయ గ్రామీణ జీవనోపాధి పథకం (డి.ఎ.వై.-ఎన్.ఆర్.ఎల్.) కింద అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మార్చి 8వ తేదీన న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్.లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్, సహాయమంత్రులు సాధ్వీ నిరంజన్ జ్యోతీ, ఫగ్గన్ సింగ్ కులస్తే, కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యదర్శి నాగేంద్ర నాథ్ తదితర ప్రముఖులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా, సంవత్సరానికి లక్ష రూపాయలకు పైగా ఆర్జించే గ్రామీణ స్వయం సహాయక గ్రూపుల (ఎస్.హెచ్.జి.) మహిళలు, లైంగిక సమన్యాయ కేంద్రాలను, డి.డి.యు.-జి.కె.వై. శిక్షణా సంస్థలను, నిర్వహించే మహిళా సభ్యులు తమ, తమ విజయగాథలను వివరించారు. ఉత్తమంగా పనితీరును ప్రదర్శించిన క్లస్టర్ స్థాయి సమాఖ్యలకు, సమర్థంగా పనిచేసే ప్రభుత్వ రంగ బ్యాంకులకు ఈ కార్యక్రమంలో ఆత్మనిర్భర సంఘటన్ అవార్డులను అందించారు. డి.డి.యు.-జి.కె.వై. పథకం కింద గరిష్ట సంఖ్యలో మహిళా అభ్యర్థులకు శిక్షణ కల్పించి, వారు జీవనోపాధితో స్థిరపడేలా చేసిన వివిధ ఏజెన్సీల ప్రతినిధులను కూడా ఈ సందర్భంగా సత్కరించారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి ఎంపికైన అవార్డు విజేతలకు న్యూఢిల్లీ కార్యక్రమంలో పాల్గొనే అవకాశమిచ్చారు.

ఈ సందర్భంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ మాట్లాడుతూ, గ్రామీణ మహిళలలు ఔత్సాహిక, క్రియాశీలక స్ఫూర్తితో పనిచేస్తూ -నయే భారత్ కీ నారీ-గా అంటే నవ్యభారతీయ మహిళలుగా రూపాంతరం చెందుతున్నారని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ప్రతిబింబించిన సానుకూల దృక్పథం ఎంతో అభినందనీయమని, దేశ ఆర్థిక వ్యవస్థను 5 ట్రిలియన్ అమెరికన్ డాలర్ల స్థాయికి తీసుకెళ్ళాలన్న ప్రధానమంత్రి మోదీ కలలను నిజం చేసేందుకు భారీ స్థాయిలో కృషి చేస్తున్నది కూడా ఈ మహిళలేనని ఆయన అన్నారు. మహిళలు అభివృద్ధి పథంలోనే పురోగమిస్తున్నారన్న విశ్వాసం తనకున్నదని, త్వరలోనే వీరు సంవత్సరానికి కాకుండా, నెలకే లక్షరూపాయలకు పైగా ఆర్జించగలరని భావిస్తున్నానని గిరిరాజ్ సింగ్ అన్నారు.

గ్రామీణాభివృద్ధి పథకాల ద్వారా వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో విజయాలు సాధించిన నవ భారత మహిళలను కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ మార్చి 9వ తేదీన సత్కరించింది. దీనదయాళ్ అంత్యోదయ-జాతీయ గ్రామీణ జీవనోపాధి పథకం (డి.ఎ.వై.-ఎన్.ఆర్.ఎల్.ఎం.), పి.ఎం.ఎ.వై.-జి, మహాత్మా గాంధీ జాతీయ. గ్రామీణ ఉపాధి హామీ పథకం, రూర్బన్ పథకాల ద్వారా వారు ఈ విజయాలను సొంతం చేసుకున్నారు. ఆగే బద్నే కీ ఆజాదీ అనే ఇతివృత్తం కింద వారికి ఈ సత్కారం నిర్వహించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ్ (పి.ఎం.ఎ.వై.-జి.) కింద 75మంది చొప్పున గ్రామీణ మహిళా లబ్ధిదారులకు పక్కాఇళ్ళను వివిధ రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాలు మంజూరు చేశాయి. వారు ఆ ఇళ్లకు యజమానులుగా లేదా,. సహ యజమానులుగా గుర్తింపు పొందారు.

పౌష్టికాహార లోపం, రక్తహీనత, మహిళల్లో శిశుజననాల రేటు తగ్గుదల తదితర అంశాలపై గ్రామీణ ప్రాంత మహిళలకు అవగాహన, చైతన్యం కల్పించేందుకు దేశవ్యాప్తంగా వందకు పైగా ర్యాలీలు నిర్వహించారు. దీన దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన (డి.డి.యు.-జి.కె.వై.) పథకాలకు, గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థలకు చెందిన 5,000మందికి పైగా ట్రెయినీలు ఈ ర్యాలీల్లో పాల్గొన్నారు. రాష్ట్రాల గ్రామీణ జీవనోపాధి పథకాలు, రీసెటీలు, పథకం అమలుచేసే సంస్థలు, వివిధ పథకాల లబ్ధిదారులు తదితర భాగస్వామ్య వర్గాల ప్రతినిధులు కూడా ఈ ర్యాలీల్లో పాల్గొన్నారు. గ్రామీణ మహిళల్లో పౌష్టికాహారానికి ఇవ్వాల్సిన ప్రాధాన్యాన్ని గురించి తెలియజెపుతూ వారు ఈ ర్యాలీల్లో పాలుపంచుకున్నారు. వివిధ గ్రామాలను కలుపుతూ సాగిన ఈ ర్యాలీల్లో సందేశాలు, సమాచారంతో కూడిన ప్లకార్డులు చేతబూని మహిళలంతా ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. వారు సైకిల్ ర్యాలీల్లో కూడా పాలుపంచుకున్నారు.

ఈ ర్యాలీలకు తోడుగా, మొక్కలు నాటడంపై క్షేత్రస్థాయి ప్రచార కార్యక్రమాలను, వ్యవసాయ, పౌష్టికాహార తోటల కార్యక్రమాలను కూడా నిర్వహించారు. దీనదయాళ్ అంత్యోదయ-జాతీయ గ్రామీణ జీవనోపాధి కార్యక్రమాల కింద జిల్లా/బ్లాకు/గ్రామ పంచాయతీ స్థాయిల్లో పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాలు జరిగాయి.

2022వ సంవత్సరం మార్చి 11వ తేదీన, దీనదయాళ్ అంత్యోదయ యోజన-జాతీయ గ్రామీణ జీవనోపాధి పథకం, కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 'జెండర్ సంవాద్' తృతీయ కార్యక్రమాన్ని నిర్వహించారు. 34 రాష్ట్రాలకు చెందిన 3వేలమందికి పైగా రాష్ట్రాల పథకాల నిబ్బంది, స్వయం సహాయక బృందాల సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. డి.డి.వై.-ఎన్.ఆర్.ఎల్.ఎం. పథకం లక్ష్యాలపై అవగాహన కల్పించే ధ్యేయంతో జాతీయ స్థాయిలో వర్చువల్ పద్ధతిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. 'మహిళల సమైక్య కృషి ద్వారా ఆహార, పౌష్టికాహార భద్రతకు ప్రోత్సాహం' అనే ఇతివృత్తంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యదర్శి నాగేంద్ర నాథ్ సిన్హా మాట్లాడుతూ, వివిధ పథకాల సేవల నిర్వహణలో మహిళల పాత్రను ప్రధానంగా ప్రస్తావించారు. ''గ్రామీణ ప్రాంతాల్లోని 5.5కోట్ల కుటుంబాలకు కోవిడ్ వైరస్ మహమ్మారి వ్యాప్తి పై అవగాహన కల్పించడంలో దేశవ్యాప్తంగా స్వయం సహాయక బృందాల (ఎస్.హెచ్.జి.) మహిళలు ఎంతో ప్రముఖ పాత్ర పోషించారు," అని ఆయన అన్నారు.

ఇక ప్రధానమంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ పథకం కింద ప్రయోజనం పొందిన 75మంది చొప్పున మహిళా లబ్ధిదారుల చేత ప్రతి రాష్ట్రంలో,.కేంద్ర పాలిత ప్రాంతంలో గృహప్రవేశాలు నిర్వహించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జీవనోపాధి అవకాశాలు పొంది, తద్వారా విజయాలు సాధించిన 75మంది చొప్పున మహిళలకు సత్కార కార్యక్రమం కూడా ఈ సందర్భంగా జరిగింది.

సఖీ కేంద్రంతో మహిళలకు రక్షణ : పమేలా సత్పతి

హైదరాబాద్, మార్చి 15:సఖి కేంద్రం ద్వారా మహిళల రక్షణకు అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఈరోజు కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సఖి జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. సఖి కేంద్రం ద్వారా మహిళల కోసం చేపట్టిన చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ? సఖి కేంద్రం ద్వారా మహిళల కోసం ప్రధానంగా వైద్యం, వసతి, రక్షణ, న్యాయ సేవలు, కౌన్సెలింగ్ సేవలు సంబంధిత శాఖల సమన్వయంతో అందించాలన్నారు. బాధితుల కోసం సైకియాట్రిస్ట్ ను ఏర్పాటు చేసి కౌన్సిలింగ్ చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని ఆదేశించారు. అన్ని శాఖల సమన్వయంతో గ్రామ స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించాలని, మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్పరిణామాలను వివరించాలన్నారు.

ఇందుకోసం జిల్లా పంచాయతీ అధికారి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నవంబర్ ఒకటి, 2019 సంవత్సరం నుండి జిల్లాలో సఖి కేంద్రం నిర్వహించడం జరుగుతుందని, ఇప్పటి వరకు 577 కేసులు రిజిస్టర్ కాబడ్డాయని, అందరికీ రక్షణ, వసతి, న్యాయ, ఆరోగ్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. మహిళల రక్షణ కోసం 181 హెల్ప్ లైన్, బాలల రక్షణ కోసం 1098 హెల్ప్ లైన్ పని చేస్తున్నాయని, ఎలాంటి సమస్యలున్నా హెల్ప్ లైన్ సేవలు తీసుకోవాలని ఆమె ప్రజలను కోరారు. సఖి కేంద్రంలో రక్షణ కోసం ఒక మహిళా పోలీసు, హోంగార్డులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ నారాయణరెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మందడి ఉపేందర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సాంబశివరావు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటేశం, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ జోసెఫ్, భువనగిరి ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ చిన్ని నాయక్, సఖి కేంద్రం నిర్వాహకురాలు డాక్టర్ ప్రమీల, లావణ్య పాల్గొన్నారు

సీఎం కేసీఆర్ తీపి కబురు - మంత్రి పువ్వాడ హర్షం

ఖమ్మం, మార్చి 15 పేదరిక నిర్మూలనలో భాగంగా డ్వాక్రా మహిళల సంఘాలకు నిధులు అందించి, విశేష సేవలు చేస్తున్న పేదరిక నిర్మూలన సంస్థలోని 3,978 ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాలు అందిస్తామని సీఎం కేసీఆర్ చేసిన ప్రకటన పట్ల మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాల పాలనలో ఎన్నడూ లేనివిధంగా సెర్ప్ సొసైటీ ప్రభుత్వ ఉద్యోగులు కాకపోయినా మహిళా సంఘాలను చైతన్యం చేసేందుకు సీఎం కేసీఆర్ విశేష కృషి చేస్తున్నారని మంత్రి అజయ్ పేర్కొన్నారు. అలాగే ఇందులో భాగంగా పని చేస్తున్న ఐకేపీ ఉద్యోగులకు కూడా ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాలు ఇస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడం సగటు సామాన్యుడి నాడి తెలిసిన సీఎం అని, ఆయనకు దార్శనికతకు ఇది ఓ ఉదాహరణ అని చెప్పారు.. మరోవైపు గత కొంత కాలంగా ఉపాధి కోల్పోయి, ఇబ్బందులు పడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్లను తిరిగి తీసుకుంటామని సీఎం నిర్ణయాన్ని మంత్రి స్వాగతించారు. ఇప్పటి నుంచి సీఎం కేసీఆర్ చేసిన సూచనల పాటించి నిరసనలు చేయకుండా ఉండాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కోరారు.

సీఎం కేసీఆర్ సంపూర్ణ ఆయురారోగ్యాల కోసం మృత్యుంజయ హోమం

హైదరాబాద్, మార్చి 15:తెలంగాణ రాష్ట్ర ప్రదాత, బంగారు తెలంగాణ నిర్మాత, సీఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావు అనారోగ్య సమస్యన్నీ తొలగి, సంపూర్ణ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆ సర్వేశ్వరుణ్ణి ప్రార్థిస్తూ రాష్ట్ర గిరిజన, స్త్రీ & శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ తన కుటుంబ సభ్యులతో కలిసి మంత్రుల నివాస ప్రాంగణంలో నేడు వేదపండితులతో, నియమ నిష్టలతో మృత్యు ంజయ హోమం నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల హఠాత్తుగా అనారోగ్యం పాలై ఆస్పత్రిలో చికిత్స పొందిన నేపథ్యంలో ఆయన అనారోగ్య పరిస్థితిపై తీవ్ర కలత చెందిన మంత్రి సత్యవతి రాథోడ్ వెంటనే కేసీఆర్ ఈ పరిస్థితి నుంచి తక్షణమే కోలుకోవాలని, సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఈ రాష్ట్ర ప్రజల ఆకాం క్షలు నెరవేర్చే శక్తి పొందాలని కోరుకుంటూ ఈ మృత్యుంజయ హోమం జరిపారు. ఉదయం 5 గంటలకు ప్రారంభమైన మృత్యుంజయ హోమం పూర్ణాహుతికి రాష్ట్ర శాసనసభా స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖల మంత్రి నిరంజన్ రెడ్డి, రాష్ట్ర షెడ్యూల్ తెగల, మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ గారు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ నిర్వాహకులు, రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్, మహబూబాబాద్ ఎంపీ మాలోతు కవిత, ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, సురభి వాణీ దేవి, తక్కెళ్లపల్లి రవీందర్, ఎమ్మెల్యేలు గండ్ర వెంకట రమణా రెడ్డి, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, పెద్ది సుదర్శన్ రెడ్డి, మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి, మహబూబాబాద్ జడ్పీ చైర్ పర్సన్ కుమారి బిందు, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్

ఇంటర్ స్టేట్ ఓపెన్ కరాటే పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులు అభినందించిన వేములవాడ డీఎస్పీ చంద్రకాంత్

రాజన్న సిరిసిల్ల, మార్చి 15:(నేటినిజం ప్రతినిధి):ఈ నెల 13 న జరిగిన కరీంనగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన 6 వ ఇంటర్ స్టేట్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో వేములవాడకు చెందిన ఒకి నావ స్పోర్ట్స్ కరాటే అకాడమీకి చెందిన కరాటే మాస్టర్ ఎం. ఏమన్నా న్ ఆధ్వర్యంలో లో కరాటే పోటీల్లో విద్యార్థిని విద్యార్థులు పాల్గొని అత్యంత ప్రతిభా కనబరిచి బంగారు వెండి పతకాలు సాధించారు..ఈ సందర్భంగా సబ్ డివిజన్ పోలీస్అధికారికార్యాలయంలో డీఎస్పీ చంద్రకాంత్ ను మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.పతకాలు విద్యార్థిని విద్యార్థుల ను పతకాలు తో పాటు ప్రశంసా పత్రాలను అందజేసిఅభినందించారు .ఈ కరాటే పోటీల్లో స్పారింగ్, ,కటా స్ విభాగాల్లో బంగారు, వెండి కాంస్య పతకాలు సాధించారు సాధించిన వారిలో సూర్య జయచందర్ ,యశ్వంత్ , ఆర్యానందన్, మనస్విని, హరిఅరుణ్.రితేష్,హర్షిత్.,అభినవ్. ధన్విక,హర్షానంద్, రిషిక్ తేజ,దీపక్, వెన్య శ్రీ ఉన్నారుఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ కరాటే కార్యదర్శి సీనియర్ జర్నలిస్ట్ఎం .ఎమన్నా న్ విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

యంటి విభాగం ఆర్ఐగా రమేష్ బాధ్యతలు స్వీకరణ

కరీంనగర్ , మార్చి 15: (నేటినిజం ప్రతినిధి): కరీంనగర్ కమీషనరేట్ మోటారు వాహనాల విభాగం రిజర్వ్ ఇన్స్పెక్టర్గా మంగళవారంనాడు నలిమేటి రమేష్ బాధ్యతలు స్వీకరించారు. రమేష్ సిరిసిల్లాజిల్లాలోని గర్జనపల్లి గ్రామానికి చెందిన వారు.

ఆయన 2012లో ఆర్ఎస్ఐగా పోలీస్శాఖలో చేరారు. ఆర్ఎస్ఐగా వరంగల్, కరీంనగర్ పిటిసిలో పనిచేశారు. 2019లో రిజర్వ్ ఇన్స్పెక్టర్(ఆర్ఐ)గా పదోన్నతి పొందారు. యంటివోగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం పోలీస్ కమీషనర్ వి నత్యనారాయణతోపాటుగా వలువురు పోలీసు ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను అందించారు

ఫిలింనగర్ బస్తీల సమస్యల పరిష్కారం కోసం రూ.3కోట్లు : ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్

హైదరాబాద్, మార్చి 15: జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలోని ఫిలింనగర్ బస్తీల్లో సమస్యలను పరిష్కరించేందుకు రూ.3కోట్ల నిధులు మంజూర య్యాయని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తెలిపారు. మంగళవారం ఫిలింనగర్లోని గౌతమ్నగర్, వినాయక్నగర్ బస్తీలకు చెందిన పలువురు నాయకులు ఎమ్మెల్యే దానం నాగేందర్ను కలిసి సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు.

బస్తీల్లో మురుగు సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని వారు పేర్కొన్నారు. గౌతమ్నగర్ కమ్యూనిటీహాల్లో నిర్వహణ సరిగా లేదని, అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా డీజే సాంగ్స్?తో న్యూసెన్స్?కు పాల్పడుతున్నారని ఫిర్యాదు చేశారు.దీనికి స్పందించిన ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ.. ఫిలింనగర్ బస్తీల్లో దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కరించేందుకు రూ.3కోట్ల నిధులు మంజూరయ్యాయని, అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే సంబంధిత బస్తీల్లో జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులతో పర్యటించిన అనంతరం పనులను ప్రారంభిస్తామన్నారు.

వినాయక్నగర్, గౌతమ్నగర్ బస్తీల్లో మురుగు సమస్యలను పరిష్కరిస్తామని, గౌతమ్ నగర్ కమ్యూనిటీహాల్లో న్యూసెన్స్? వ్యవహారంపై విచారణ చేయించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు నగేష్ సాగర్తో పాటు బస్తీ నాయకులు లక్ష్మీనారాయణ, రవి నాయక్, తిరుపతి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ఆహ్వానం
సలీమ కవిత్వం
జవాబు కావాలి
పుస్తకావిష్కరణ
16.03.2022, బుధవారం, సా॥ 5 గంటలకు,
షోయబ్‌హాల్, సుందరయ్య విజ్ఞాన కేంద్రం, హైదరాబాద్.
ముఖ్య అతిథి
జూలూరి గౌరిశంకర్, చైర్మన్, తెలంగాణ సాహిత్య అకాడమి
ఆవిష్కర్త
ఎస్.కె. మస్తాన్‌బి, జిల్లా రంగారెడ్డి జిల్లా
అతిథులు
శిలాలోలిత, ప్రముఖ కవి
గుడిపాటి, ప్రముఖ కవి, విమర్శకులు
కె. ఆనందాచారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ సాహితి
అయినంపూడి శ్రీలక్ష్మి, డిప్యూటి డైరెక్టర్, తెలుగు యూనివర్శిటీ
మెర్సీ మార్గరెట్, కేంద్ర సాహిత్య అకాడమీ యువపురస్కార గ్రహీత
మానస ఎండ్లూరి, కేంద్ర సాహిత్య అకాడమీ యువపురస్కార గ్రహీత
జరీనా బేగం, ప్రముఖ కవి
పుస్తక పరిచయం
ఎం. విప్లవ్ కుమార్, రచయిత
అధ్యక్షత
నస్రీన్ ఖాన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, తెలంగాణ సాహితి
ఆహ్వానం
జి.నరేష్
వందన సమర్పణ
సయ్యద్ ముజాహిద్
తెలంగాణ సాహితి

సిద్ధాంతాలతో ఏనాడూ రాజీపడని గాంధేయవాది మగన్‌భాయి దేశాయ్

మగన్‌భాయ్ దేశాయ్ భారత స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొనడమే కాదు, దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించడానికి ముందు, తర్వాత కూడా సంఘ సంస్మరణల్లో క్రియాశీల పాత్ర పోషించారు. 1889 అక్టోబర్ 11వ తేదీయన ఆయన గుజరాత్‌లోని ఖేదా జిల్లాకు చెందిన ధర్మాజ్ గ్రామంలో ఒక దైవభక్తి ప్రూపూర్తిమైన కుటుంబంలో జన్మించారు. ఆయన ఎన్నడూ తన సిద్ధాంతాలతో రాజీ పడలేదు. మగన్‌భాయ్ దేశాయ్ ముంబైలో విద్యాభ్యాసం చేస్తుందగా మహాత్మాగాంధీ ప్రసంగం విన్న అనంతరం స్పూర్తిని పొంది విద్యాభ్యాసానికి స్వస్తి చెప్పారని చెబుతూ ఉంటారు. ఆ తర్వాత ఆయన చదువు పూర్తి చేసుకుని ఉపాధ్యాయుడుగా పని చేయడం ప్రారంభించారు. 1930 సంవత్సరంలో శాసనోల్లంఘన ఉద్యమంలో ఆయన మగన్ భాయ్ దేశాయ్ చురుగ్గా పాల్గొన్నారు. 1932వ సంవత్సరంలో ఆయనను బ్రిటిష్ ప్రభుత్వం అరెస్టు చేసింది. క్విట్ ఇండియా ఉద్యమంలో కూడా క్రియాశీల పాత్ర పోషించిన ఆయన బ్రిటిష్ పాలకుల అణచివేత విధానాలకు వ్యతిరేకంగా గళం విప్పారు. ఉద్యమంలో కొనసాగారు. 1939లో గాంధీజీ సిద్ధాంతాల ప్రచారానికి మగన్‌భాయ్ దేశాయ్ ఎడ్యుకేషన్ అండ్ లిటరేచర్ పేరిట ఒక మ్యాగజైన్ ప్రారంభించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా ఆయన విద్య, దేశీయ పరిశ్రమలు, మద్యపాన నిషేధం కోసం పోరాడుతూ గాంధీజీ విలువల ప్రచారాన్ని కొనసాగించారు. ప్రాథమిక స్థాయి నుంచి విశ్వవిద్యాలయ స్థాయి వరకు మాతృభాషలోనే విద్యాభ్యాసం సాగాలని ఆయన దృఢంగా వాదించారు. గాంధీయన్ సిద్ధాంతాలకు గట్టి మద్దతుదారుడైన మగన్ భాయ్ దేశాయ్ ఖాదీ, హిందీ, మద్యపాన నిషేధం, సర్వోదయ, వయోజన విద్య, గాంధీజీ సాహిత్యం వంటి వివిధ అంశాలపై ఏర్పాటైన 30కి పైగా ప్రాంతాయ, జాతీయ స్థాయి కమిటలలో సన్నిహితంగా పని చేశారు. విద్య, సంస్కృతి, చరిత్ర, గాంధీజీ సిద్ధాంతాలు, మతం, రాజకీయాలు,అర్థశాస్త్రం, సామాజిక శాస్త్రం వంటి పలు అంశాలపై వ్యాసాలు రాయడంతో పాటుపలు పుస్తకాలు ప్రచురించారు. చక్కని పాత్రికేయుడు కూడా అయిన ఆయన కొన్ని పుస్తకాలకు అనువాదం కూడా చేశారు. గుజరాత్ విద్యాపీఠ్‌ను వదిలి తర్వాత ఆయన 1961లో తుదిశ్వాస వదిలే వరకు ఆయన సత్యాగ్రహ వారపత్రిక ఎడిటర్‌గా ఉన్నారు. మగన్ భాయ్ దేశాయ్ 1969 ఫిబ్రవరి ఒకటో తేదీన మరణించారు.,

ఘనంగా ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవ వేడుకలు.

రాజన్న సిరిసిల్ల, మార్చి 15:(నేటినిజం ప్రతినిధి):రాజన్న సిరిసిల్ల పౌర సరఫరా శాఖ, కన్స్యూమర్స్ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం సిరిసిల్ల జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్వో సింగిరెడ్డి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతీ వినియోగదారుడు తమ హక్కులు తెలుసుకునే అంశంపై ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ ఖిమ్యానాయక్ మాట్లాడుతూ 1986లో వినియోగదారుల హక్కుల చట్టం అమల్లోకి వచ్చిందన్నారు. వినియోగదారుల హక్కుల పట్ల అవగాహన కల్పించడం ఈ వేడుకలు ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. వినియోగదారులు వస్తుసేవల విష యంలో ఏదైనా లోపాలు లేదా అన్యాయం జరిగిన ప్పుడు వినియోగదారుల ఫోరంలలో తగిన న్యాయం పొందవచ్చునని అన్నారు. కావున ప్రతి ఒక్కరూ వినియోగదారుల హక్కులు తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. అనంతరం వినియోగదారుల మండలి అధ్యక్షులు హబీబ్ బాషా ను అదనపు కలెక్టర్ ఖిమ్య నాయక్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమ ంలో వినియోగదారుల మండలి అధ్యక్షులు హబీబ్ బాషా, సిరిసిల్ల వినియోగదారుల అధ్యక్షులు ఝాన్సీ, వేముల మార్కండేయులు, చీకటి అనిల్ పౌరసరఫరాల శాఖ అధికారులు వహీదు, ప్రవీణ్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు సీఎం రిలీఫ్‌ఫండ్

హైదరాబాద్, మార్చి 15: అనారోగ్యంతో బాధపడుతున్న షేక్‌పేట డివిజన్‌కు చెందిన హీరాబాయి అనే మహిళ చికిత్స కోసం సీఎం రిలీఫ్‌ఫండ్ కింద మంజూరయిన రూ.2.75లక్షల ఎల్‌వోసీ పత్రాన్ని మంగళవారం జూబ్లీహిల్స్? ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ బాధితుల కుటుంబ సభ్యులకు అందజేశారు.

పేదరికంతో బాధపడుతున్న వారికి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తితే వారి పరిస్థితి మరింత దయనీయంగా మారుతుందని, అలాంటివారిని ఆదుకునేందుకు సీఎం రిలీఫ్‌ఫండ్ కింద ప్రభుత్వ సాయం అందిస్తున్నామని ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు దుర్గం ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అగ్రిస్టాక్ డాటాతో రైతుల గుర్తింపు (ఎఫ్ఐడి) అనుసంధానం

న్యూఢిల్లీ, మార్చి 15:ఇండియా డిజిటల్ ఇకో సిస్టం ఆఫ్ అగ్రికల్చర్ (వ్యవసాయరంగానికి అనుకూలమైన డిజిటల్ వ్యవస్థ – ఐడిఇఎ) నివేదికను ఖరారు చేసే ప్రక్రియలో ఉన్న విభాగం ఉన్నత స్థాయి టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. విషయాంశ నిపుణులు, రైతులు, రైతు ఉత్పత్తి సంస్థలు (ఎఫ్‌పిఒలు), సాధారణ ప్రజల నుంచి టాస్క్ ఫోర్స్ వ్యాఖ్యలను, అభిప్రాయాలను ఆహ్వానించి, వాటిని పరిగణలోకి తీసుకుంది. దీని ఆధారంగా, దేశవ్యాప్తంగా అగ్రిస్టాక్ (వ్యవసాయం కోసం అనుకూల డిజిటల్ వాతావరణం)కు చట్రాన్ని ఖరారు చేసే ప్రక్రియలో శాఖ ఉంది. ఇది, దేశంలో వ్యవసాయ రంగం సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి, రైతుల ఆదాయాన్ని పెంచడానికి ప్రభావవంతంగా తోడ్పడేలా డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా వ్యవసాయం కేంద్రంగా నూతన పరిష్కారాలను రూపొందించడానికి పునాదిగా ఉపయోగపడుతుంది. ఒకసారి ఖరారు చేస్తే, ఇది వినూత్న వ్యవసాయం కేంద్రంగా ఉండే పరిష్కారాలు తోడ్పడే సాంకేతికతలు రైతుల ఆదాయాన్ని పెంచడమే కాక, వ్యవసాయ భూమి సామర్థ్యాన్ని మెరుగుపరచడం ద్వారా సమగ్ర లక్ష్యమైన రైతుల ఆదాయాలను రెట్టింపు చేయడం దాన్ని సాధ్యం చేసి దేశంలో వ్యవసాయ రంగాన్ని సమర్థవంతం చేస్తుంది. శాఖ సంఘటిత రైతాంగ డేటాబేస్‌ను కూరుస్తోంది, పూర్తైన వెంటనే ఇది అగ్రిస్టాక్‌కు కీలక అంశంగా ఉపయోగపడనుంది.

ప్రస్తుతానికి శాఖ, ప్రభుత్వంలోని వివిధ డాటా సైలలో అందుబాటులో ఉన్న డాటాను, అంటే, బహిరంగంగా అందుబాటులో ఉన్న సమాచారంతో సంఘటిత డేటా బేస్‌ను రూపొందిస్తున్నారు.

మొబైల్ అప్లికేషన్లు, వెబ్‌సైట్లు సహా పలు డిజిటల్ వేదికల ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న రైతులకు శాఖ చేరువ అవుతోంది.

ఈ సమాచారాన్ని కేంద్ర వ్యవసాయ, రైతాంగ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ నరేంద్ర సింగ్ తోమర్ లోక్‌సభలో నేడు లిఖితపూర్వక సమాధానం ద్వారా వెల్లడించారు.

ముంపు గ్రామాల సమస్యలపై ఐదవరోజు కొనసాగిన రిలే దీక్ష

రాజన్న సిరిసిల్ల, మార్చి 15:(నేటినిజం ప్రతినిధి):వేములవాడ, మార్చి 15: మిడ్ మానేరు నిర్వాసితులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలనిభారతీయ జనతాపార్టీ వేములవాడ అర్బన్ మండల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్ష మంగళవారంతో ఐదవరోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం నిర్వాసితులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని, లేనియెడల బీజేపీ పక్షాన పోరాటాలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్, బిజెపి మండల అధ్యక్షులు వైస్ ప్రెసిడెంట్ రేగుల పర్శరాం, మండల కార్యదర్శి చల్ల నరసయ్య, మండల అధికార ప్రతినిధి పార్వతి వేణు, ఎడ్ల హరీష్, కూతురు బక్కయ్య, వేముల నాగరాజు, పార్వతి, సాయిలు గౌడ్, గంట మహేష్, గలిపెల్లి బాబు, తినికి శ్రీనివాస్, దాసరి నాగరాజు, శివరాత్రి నరసయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లను వెంటనే విడుదల చేయాలి..

–బీజేవైఎం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి

రాజన్న సిరిసిల్ల, మార్చి 15:(నేటినిజం ప్రతినిధి):ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లలో జాప్యం చేయకుండా, వెంటనే విడుదల చేయాలని బీజేవైఎం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు మంగలవారంవినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ఉద్యోగ నోటిఫికేషన్లు పత్రికలో ప్రకటనకు మాత్రమే పరిమితం అయ్యాయని నన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్లు వస్తున్నాయనే ఆశతో తెలంగాణలోని నిరుద్యోగ యువత గతంలోనే కోచింగ్ సెంటర్ల లో చాలా డబ్బులు చెల్లించి కోచింగ్ లో తీసుకున్నారని గుర్తుచేశారు. నోటిఫికేషన్లు వస్తాయనే ఆశతో చాలా సమయం వేచిచూసి, ఉద్యోగ నోటిఎ కేషన్లు రాక చాలా మంది ప్రాణాలు తీసుకున్నారని అన్నారు. మళ్లీ ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ఇస్తామని ఆశ చూపి, ఉద్యోగ నోటిఫికేషన్ల పేరుతో దరఖాస్తుల కోసం ఫీజులు వసూలు చేసి ప్రభుత్వ ఖజానా నింపుకోవడానికి కొత్త పథకం వేసిందని మండిపడ్డారు. ఉద్యోగ నోటిఫికేషన్ల పేరుతో నిరుద్యోగ యువత ప్రాణాలు తీసుకునేలా చేయొద్దని,రాష్ట్రంలో ఇటీవల ప్రభుత్వం ఉద్యగ నోటిఫికేషన్ ప్రకటిస్తామని చెప్పినప్పటికీ, ఉద్యోగ నోటిఫికేషన్లతో పాటు అన్ని వర్గాల పేద నిరుద్యోగ యువతకి ఉచితంగా కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి జాప్యం లేకుండా నోటిఫికేషన్ విడుదల చేయాలని , ఎలాంటి ఫీజులు లేకుండా ఉద్యోగ దరఖాస్తులు తీసుకోవాలని, జాప్యం లేకుండా ఉద్యోగ నియామకాలు చేపట్టాలన్నారు. లేనియెడల బీజేవైఎం రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ తరపున పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మహంకాళి శ్రీనివాస్ గౌడ్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జింక అనిల్ గారు, ఉపాధ్యక్షులు మిర్యల్కర్ బాలాజీ ,దుదం శివ ,మిక్కిలి విజేందర్ కార్యదర్శులు వంగ అనిల్ కుమార్,ఎర అరవింద్ గౌడ్, చిందం నరేష్ మరియు బీజేవైఎం మండల అధ్యక్షులు మండల మోర్చా నాయకుల మరియు తదితరులు పాల్గొన్నారు

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు పిల్లలు మృతి

అమరావతి, మార్చి 15: జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు చిన్నారులు చనిపోయారు. తెర్లాం మండలంలోని టెక్కలి వలస దగ్గర ఈ ప్రమాదం చోటుచేసుకునంది. బైక్, స్కూల్ బస్ ఢీ కొన్నాయి. ప్రమాద స్థలంలోనే ముగ్గురు పిల్లలు మృతి చెందారు. మరో ఇద్దరు పిల్లలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం వీరిని ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రానున్నది పరీక్షా సమయం.. కలిసికట్టుగా ముందుకెళ్దాం: ఎమ్మెల్యేలకు జగన్ దిశానిర్దేశం

అమరావతి, మార్చి 15:2024 ఎన్నికలే లక్ష్యంగా వైసీపీ ఎమ్మెల్యేలకు ఆ పార్టీ అధినేత, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. సంక్షేమ పథకాల అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించి పార్టీ అభివృద్ధికి పాటుపడాలని, క్షేత్రస్థాయిలో నిత్యం ప్రజల్లో ఉండాలని సూచించారు. జనాల్లోకి వెళ్లేలా ప్లాన్ చేసుకోవాలని చెప్పారు. ఇకపై మే నెల నుంచి నెలకు 10 గ్రామ సచివాలయాలను సందర్శించి అక్కడి సమస్యలను విని పరిష్కరించేలా చూడాలన్నారు. నియోజకవర్గాల్లో పెండింగ్ పనుల బిల్లుల బకాయిలను ఏప్రిల్ నెలలోగా చెల్లించేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేల పనితీరుపై నిత్యం నివేదిక తెప్పించుకుని సమీక్షిస్తానని, ఎవరు బాగా పనిచేస్తే వారికే భవిష్యత్ ఉంటుందనేది మరువొద్దని చెప్పారు. అన్ని గ్రామాల్లో బూత్ కమిటీలను బలోపేతం చేయాలని, బూత్ కమిటీల్లో సగం మంది మహిళలనే నియమించేలా చూడాలని ఎమ్మెల్యేలను జగన్ ఆదేశించారు. జూలై 8 న పార్టీ ప్లీనరీ నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.

త్వరలో మంత్రివర్గాన్ని విస్తరించనున్న విషయాన్ని ఎమ్మెల్యేల సమావేశంలో జగన్ మరోసారి వెల్లడించారు. మంత్రి పదవి దక్కకపోతే పక్కన పెట్టినట్లుగా భావించొద్దని హితవుపలికారు. సామాజిక సమీకరణాల వల్ల కొన్ని మినహాయింపులు మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో ఉంటాయని చెప్పారు. మంత్రి పదవులు దక్కని అర్హులను గుర్తించి పార్టీ బాధ్యతల్లో, జిల్లా అధ్యక్ష పదవుల్లో నియమిస్తామని హామీ ఇచ్చారు. అక్కడ బాగా పనిచేస్తే క్యాబినెట్‌లోకి తీసుకునే అవకాశాలు ఉంటాయని, మీరూ గెలవడంతోపాటు పార్టీని గెలిపించుకుని వస్తే తప్పకుండా అవకాశాలు వస్తాయనేది మరిచిపోవద్దన్నారు. త్వరలో 26 కొత్త జిల్లాలకు అధ్యక్షులను నియమించనున్నట్లు జగన్ తెలిపారు. వైసీపీ నాయకులు వచ్చే నెల 2 నుంచి అన్ని జిల్లాల్లో గడప గడప వైఎస్సార్ కార్యక్రమాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు.

ఎన్నికలకు ఇప్పటి నుంచే సమాయత్తం..

మూడేండ్ల తర్వాత తొలిసారిగా వైసీఎల్పీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి సీఎం జగన్ అధ్యక్షత వహించి ఎమ్మెల్యేలను ఉద్దేశించి ప్రసంగించారు. ఇవాల్టి వైసీపీ ఎల్పీ సమావేశాన్ని పరిశీలిస్తే వచ్చే ఎన్నికలకు పార్టీ సమాయత్తమవుతున్నట్లుగా తెలుస్తున్నది. దానికి సంబంధించిన కసరత్తును అడ్వాన్సుగా జగన్ ప్రారంభించారు. ఎనిమిది నెలలపాటు గ్రామ సచివాలయాల సందర్శన చేపట్టి ప్రజల్లోకి వెళ్లేందుకు పార్టీ అధినాయకత్వం సిద్ధమైంది. పనిచేయని ఎమ్మెల్యేలకు వచ్చే ఎన్నికల్లో టికెట్ కేటాయించేది లేదని కరాఖండితంగా చెప్పినట్లుగా జగన్ మాటలు బట్టి తెలుస్తున్నది.

మంత్రి ఎర్రబెల్లికి కృతజ్ఞతలు తెలిపిన వీఓఏల సంఘం నేతలు

హైదరాబాద్, మార్చి 15:సెర్ప్ ఉద్యోగులు, ఐకేపీ, వీఓఏలకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాలు అందజేస్తామని అసెంబ్లీ లో సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఇందుకు ఎంతగానో కృషి చేసి, సీఎం కేసీఆర్‌ను ఒప్పించి తమకు బాసటగా నిలిచిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుని రాష్ట్ర వీఓఏల సంఘం అధ్యక్షురాలు మాధవి నేతృత్వంలో పలువురు ఉద్యోగులు అసెంబ్లీ లాబీల్లో కలిశారు.

ఈ సందర్భంగా మంత్రికి వారు తమ కృతజ్ఞతలు తెలిపారు. సెర్ప్, ఐకేపీ, ఉద్యోగులు, వారి కుటుంబాలు జీవితాంతం గుర్తు పెట్టుకుంటాయన్నారు.

నిరుద్యోగులకు శుభవార్త -ఇంద్రన్నమెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఉచిత శిక్షణ

రంగారెడ్డి, మార్చి 14:మహేశ్వరం నియోజకవర్గంలోని విద్యావంతులైన నిరుద్యోగ యువత రానున్న పోటీ పరీక్షల్లో విజయం సాధించేందుకు అవసరమైన కోచింగ్ ను రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి, రాష్ట్ర టీఆర్ఎస్ యువ నాయకులు, ఇంద్రన్న మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ పి.కార్తీక్ రెడ్డి సహకారంతో ఉచితంగా ఇవ్వనున్నట్లు ఇంద్రారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఒక ప్రకటనలో తెలిపింది. ఎస్ఐ, కానిస్టేబుల్, గ్రూపు 3, గూపు 4 ఉద్యోగాలకు సంబంధించి కోచింగ్ ఇవ్వనున్నట్లు పేర్కొంది. ఈ కోచింగ్ ను నగరంలో పేరొందిన పీజేఆర్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ పి.జగదీశ్వర్ రెడ్డి నేతృత్వంలో అందజేయనున్నట్లు వెల్లడించారు. తుక్కుగూడలో ఇందుకు సంబంధించి శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ట్రస్ట్ పేర్కొంది. ఆసక్తి కలిగిన అభ్యర్థులు కందుకూరు, మహేశ్వరం, బాలాపూర్, మీర్ పేట్, పహాడీషరీఫ్ పోలీసు స్టేషన్లలో దరఖాస్తు చేయాలని కోరింది. కోచింగ్ ఏప్రిల్ మొదటి వారంలో తరగతులను ప్రారంభించనున్నట్లు ట్రస్ట్ తెలిపింది.

ఆదిత్య (లిటరలీ) పబ్లికేషన్స్
ఆవ్వనము
తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో
సాహితీ మిత్రుల ఆధ్వర్యంలో
ఆడెపు లక్ష్మీపతి
సాహిత్య వ్యాసాల సంపుటి
'దిక్చక్రం'
ఆవిష్కరణ సభ
తేది: 19 మార్చి, 2022, శనివారం, సాయంత్రం 6 గం॥లకు
వేదిక: కాన్ఫరెన్స్ హాల్, రవీంద్రభారతి, హైదరాబాద్.
అధ్యక్షత : నిఖిలేశ్వర్
ముఖ్యఅతిథి & ఆవిష్కరణ : కె. శివారెడ్డి
విశిష్ట అతిథులు : జూలూరు గౌరీ శంకర్, మామిడి హరికృష్ణ
వక్తలు : సంగిశెట్టి శ్రీనివాస్ థింసా
ఆత్మీయ అతిథులు : వాసిరెడ్డి నవీన్ బండి సాయన్న నిజాం వెంకటేశం
రచయిత స్పందన : ఆడెపు లక్ష్మీపతి
అందరూ ఆహ్వానితులే....

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. RNI No.52865/93.
E-mail :netinijam93@gmail.com